



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 28, జూలై, 2025




# భద్రాద్రి కాంగ్రెస్‌లో ఆగని కుమ్ములాటలు

భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)- భద్రాద్రి కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు కొనసాగుతుంది.తాజా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వర్గీయుల ఒకరి పై మరొకరు ఆధిపత్య పోరు ఉప్పు, నిప్పులాగా పెట్రేగిపోతున్న పరిస్థితులు కనబడుతున్నాయి.. ఇటీవల ఓ వర్గానికి చెందిన అనుచరుడు సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ఇరు వర్గాల మధ్యన మరింత కుంపటి లేపింది. భద్రాచలం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న పొదెం వీరయ్య గడిచిన అసెంబ్లీ ఎన్నిక ల్లో గెలవకపోవడంతో ఒకసారిగా సీన్ రివర్స్ అయిపోయింది.ఇదే క్రమంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు కాంగ్రెస్ గూటికి చేరడంతో డివిజన్ రాజకీయ ముఖచిత్రమే మారిపోయింది. ఇటీవల దుమ్ము గూడెం మండలంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నిజమైన నాయకుడు కాదని పొదెం చేసిన వ్యాఖ్యలతో వర్గ పోరు బహిర్గతమైంది.

- తారస్థాయికి విబే దాలు...
- అయోమాయంలో పడ్డ పార్టీ క్యాడర్...
- పార్టీ అధిష్టానం దృష్టికి సైతం తీసుక వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం...

2లో




# రెండో రోజూ రెపరెపలాడిన ఎర్రజెండా



- ముగిసిన సిపిఐ మహాసభలు
- బిజేపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను అనచాలనే కుట్ర
- ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేద్దాం
- యువతతోనే రాజకీయ భవిష్యత్
- ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలి
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం భాగం హేమంత రావు



# యూరియా అందేదెన్నడో..



ఖమ్మం, జూలై 27 ( సూర్య బ్యూరో ) : ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ పనులు మరింత ఊపందుకున్న నేపథ్యంలో రైతులను యూరియా కొరత వేది స్తోంది. ఒక వైపు జిల్లా లో ఇబ్బదిముబ్బడిగా వర్షాలు కురుస్తుండడం తో పంటల సాగు ఊపందుకుంది. జిల్లాలో ప్రధానంగా వరి పత్తి మొక్కజొన్న , పెసర తదితర వర్షాధార పంటలు సాగుచేస్తున్నారు. ఇంకా కొన్ని చోట్ల ఇప్పుడే దుక్కులు దున్ని దమ్ములు చేసి నార్లు పోస్తున్నారు. ఇప్పటికే సాగు చేసిన పత్తి, వరి, మొక్కజొన్నను కాపాడుకునేందుకు రైతులు ఎరువులు కోసం ఎరువుల దుకాణాలు, సొసైటీ ఎరువుల సేల్ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. డిమాండ్ కు తగ్గ ఎరువుల సరఫరా లేకపోవడంతోజిల్లా రైతులను ఎరువుల కొరత పీడిస్తోంది. అధికారులు చెబుతున్న దానికి క్షేత్ర స్థాయిలోని పరిస్థితులకు పొంతన లేకుండా ఉందంటున్నారు.

2లో

- యూరియా కొరతతో రైతన్న దిగాలు
- డిమాండ్ ఫుల్.. సరఫరా నిల్
- ఎరువులు కోసం సొసైటీ ల వద్ద పడిగాపులు
- బ్లాకులో ఎరువులు?
- ఉచిత సలహాలిస్తున్న అధికారులు
- కేంద్రానికి లేఖలు రాశామంటున్న మంత్రులు

# రోడ్డు అంచున దుకాణాలు.... పొంచి ఉన్న ప్రమాదం..



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : రెండు జాతీయ రహదారులు కలిసే కూడలి వీఎం బంజర్ రింగ్ సెంటర్. రింగ్ సెంటర్ ని ఆనుకుని ఆర్టీసీ బస్టాండ్...బస్టాండ్ ఆవరణంలో నిర్మించిన ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్‌లు. టెండర్ల ద్వారా షాపులను చిన్న తరహా వ్యాపారాలకు కేటాయించింది ఆర్టీసీ యాజమాన్యం.

- రహదారి పైనే ఆర్టీసీ షాప్‌ల నిర్వహణ
- అద్దె పైసలకు ఆరాటం....
- ప్రాణాలతో చెలగాటం...
- భద్రతా ప్రమాణాలు బేకారత్
- రోడ్డు అంచున ఆర్టీసీ అద్దె దుకాణాల దుస్థితి

3లో



# భద్రాద్రి కాంగ్రెస్‌లో ఆగని కుమ్ములాటలు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో తాజా, మాజీల మధ్యన నాటి నుంచి పచ్చ గడ్డి వేస్తే భగ్గున మండే అంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్ రెండు వర్గాలుగా చీల్చింది. రెండు ప్రధాన వర్గాలు విడిపోయి ప్రతిదానికి ఒకరిపై మరొకరు కత్తులు దూసుకునేదాకా వ్యాహారం చేరింది. ఈ నేపథ్యంలో బి ఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై గెలిచిన, డాక్టర్ వెంకటరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి, మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్యకి మధ్యన తొలినాలలో కొంత అడప, దడప కలిసిన, రాను.. రాను ఆ ఇద్దరు నేతల నడుమ పొసకక కొంత దూరం ఏర్పడింది. ఒక వరలో రెండు కత్తులు ఎప్పుడు ఇమడవు.. రాజకీయాల్లో ఇక చెప్పే పరిస్థితి ఉండదు. ఈ పరిస్థితుల్లో పార్టీలో జరుగుతున్న కుమ్ములాటలు పార్టీ క్యాడర్‌ను అతలాకుతలం చేసింది. రాజకీయాల్లో ఇక ఇరు వర్గాల మధ్యన రగులుతున్న మంటలు కార్యకర్తలకు ప్రాణ సంకటంగా మారిందని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పార్టీలో సీనియర్ కావడంతో పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన వీరయ్యను శాంతి పరిచేందుకు అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అందించిన అధిష్ఠానం ఆయనకు అంతకుమించిన అవకాశాలు ఇవ్వకపోవడంతో, కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన ఎమ్మెల్యే వెంకట్రావు అధికార యంత్రాంగాన్ని తన గుప్పిట్లో పెట్టుకొని అంతా తానే అన్నట్టుగా చక్రం తిప్పడం పొదెం వర్గీలకు ఏమాత్రం నచ్చడం లేదు. ఈ క్రమంలో వీరయ్య వర్గాన్ని పూర్తిగా విస్మరించి పనులు చేసుకోబోతున్నారని వీరయ్య వర్గీయులు నాటి నుంచి ఆవేదన చెందుతూనే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తొలినాలలో వీరయ్య వర్గం అభిప్రాయాలైన పరిగణములకు తీసుకున్న ఎమ్మెల్యే రోజులు గడిచే కొద్ది ఆ వర్గాన్ని పూర్తిగా పక్కకు పెట్టే రనేది స్పష్టంగా కనబడుతుంది..

### కాంగ్రెస్‌లో తారా స్థాయికి చేరిన కుమ్ములాటలు....

అధికార రాజకీయ తాజా, మాజీ ఎమ్మెల్యేల కుమ్ములాటలు తీవ్ర తారస్థాయికి చేరాయి. ఏది ఏమైనా భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలకు వేదిక అయింది. రాజకీయ ప్రత్యర్థులు ఎమ్మెల్యే వెంకట్రావు, పొదెం వీరయ్య ఒకే పార్టీలో ఉండడంతో ఆ నేతల మధ్యన రగిలిపోతున్న మంటలు పార్టీకి తలనొప్పిగా మారింది. తాజా, మాజీ ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా అధికార పార్టీకి చెందిన వారే కనుక వర్గ విభేదాలకు తావు లేకుండా పరిపాలన సాగినట్లయితే అది కాంగ్రెస్ పార్టీకి లాభం అన్న విషయం వీరు గుర్తించవలసి ఉంది. డివిజన్లో అలాంటి పరిస్థితులు ఈ ముఖ్య నేతల మధ్యన లేకపోవడం వలన వర్గ పోరు రోజుకు, రోజుకు రచ్చకెక్కుతుంది. కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఏ పథకం లబ్ధిదారుల గుర్తింపు జరగాలన్నా స్థానిక ఎమ్మెల్యే సిఫార సే ప్రధానమని కరాకండిగా చెప్పుతుండడంతో మాజీ ఎమ్మెల్యే వీరయ్య వర్గానికి ప్రతిసారి ఎదురు గాలి వీస్తుంది. అంతేకాకుండా ఈ ఇద్దరి నేతల మధ్యన భద్రాద్రి అధికారులు నలిగిపోతున్నారు..

### అసంతృప్తితో ఉన్న మాజీ ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోని పరిస్థితులను పరిశీలిస్తే ప్రధానంగా ప్రభుత్వ పథకాలు, మండలంలోఉన్న కాంట్రాక్టు పనులు సైతం తాజా ఎమ్మెల్యే వర్గీయులు చేసుకుబోతున్నారని వీరయ్య వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలాఉండగా అసంతృప్తిగా ఉన్న వీరయ్య శిబిరం స్వయాన వీరయ్య ముందే బాధను విన్నవించుకుంటున్న ఆయన సైతం ఏం చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్నారని తెలుస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావుపై, కాంగ్రెస్ అభ్యర్థిగా వీరయ్య రాజకీయ ప్రత్యార్థులుగా పోటీలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గం లోపాయి కారిగా తెల్లం వెంకటరావుకు సపోర్ట్ చేయడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై తెల్లం వెంకటరావు సుమారు నాలుగువేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మళ్లీ ఐదేళ్ల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెల్లం వెంకటరావుని ఎలాగైనా ఓడించాలని పొదెం వీరయ్య కసితో ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నుంచి ఒక ఎమ్మెల్యేని కూడ అసెంబ్లీలో అడుగుపెట్టకుండా చేస్తానని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సవాలు విసిరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన పంతం నిలుపుకునేల తన మైండ్ గేమ్‌తో ఉమ్మడి కమ్మం నుంచి టీఆర్ఎస్ తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని పాపం వీరయ్య భద్రాద్రి నుండి పోటీ చేయడానికి అవకాశం లేకుండనే బ్రేక్ వేశారు. ఇది పొదెం వీరయ్య జీర్ణించుకోలేక తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అసంతృప్తి తో ఉన్న వీరయ్యను కారు ఎక్కించడానికి టిఆర్ఎస్ నాయకత్వం అన్ని విధాల ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ రెండవసారి అధికారం చేపట్టిన ఆనాటి సీఎం కేసీఆర్ సైతం వీరయ్యను కారెక్కించాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, పార్టీకి విధేయుడుగా ఉన్నా వీరయ్య అప్పట్లో టిఆర్ఎస్ చేసిన ప్రలోభాలకు లొంగి పార్టీ మారడానికి ఇష్టపడలేదు. ఈ క్రమంలో భద్రాచలం నియోజకవర్గం లో సంభవించిన రాజకీయ మార్పుల నేపథ్యంలో తనకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం వస్తుందా? రాదా?అని సందిగ్ధంలో ఉన్న వీరయ్య సుప్రీం కోర్టులో వేసిన ఎమ్మెల్యే తెల్లం, వెంకట్రావుతో పాటు 10 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ తీర్పుపైగురి పెట్టుకునిఉన్నాడు. వీరయ్య కు పరిస్థితులు అనుకూలించక కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి చాన్స్ రాకుంటే వీరయ్య మరో దారి చూసుకోక తప్పదు. అప్పుడు టిఆర్ఎస్ లేదా బిజెపిలు ఆయనకు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిల్లో వీరయ్య కాంగ్రెస్‌ను వీడి, బీఆర్ఎస్‌లో చేరతారా? అనేది ప్రశ్నార్థకం. తెలంగాణలో అధికారం చేపట్టాలనే లక్ష్యంతో ఉన్న బిజెపి, టిడిపి జనసేన కూటమి ప్రజా ధారణ కలిగిన వీరయ్య వంటి నిజాయితీ, నికార్సైన నాయకుల వేటలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

### పొదెం వీరయ్యకు బ్రేక్ వేసిన తెల్లం..

ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలోకి రాకముందు టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య మాటకి పార్టీలోను, అధికారులు దగ్గర తిరుగులేదని చెప్పవచ్చు.. అయితే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్యే పదవి పలుకుబడితో వీరయ్య ను రాజకీయంగా ఎదగకుండా బ్రేక్ వేసిందనేది వాస్తవం.. దీంతో పొదెం శిబిరం తీవ్ర నిరాశ స్పృహలో ఉంది. ఇద్దరి నేతల మధ్యన సమన్వయం చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడైన వీరయ్యకు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పదవి ఇచ్చినప్పటికీ జిల్లా అధికారుల దగ్గర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సపోర్టుతో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాటే నెగ్గుతుంది.. వీరయ్య తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కుని నమ్ముకున్నప్పటికీ ఆయన నుంచి కూడా ఆశించిన సపోర్టు లభించడం లేదని పాపం వీరయ్య వర్గం అసంతృప్తిగా ఉంది. ఏ విషయంలోనైనా ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లందే హవా నడుస్తుంది. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు దక్కలేదు. వెంకట్రావు వెంట కాంగ్రెస్ లోకి వచ్చిన టిఆర్ఎస్ శ్రేణులైన వలసవాదులు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని వీరయ్య వర్గీయులు ఆరోపణలు చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తే పార్టీ పగ్గాలు డిసిసి అధ్యక్షుడైన పొదెం చేతిలో ఉన్నప్పటికీ రాష్ట్ర మంత్రిపొంగులేటి అండదండలతో ఎమ్మెల్యే వెంకటరావు చక్రం తిప్పుతున్నారన్నది వాస్తవం.

### అంతర్గత పోరుతో పార్టీకి నష్టం.....

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా వర్గ పోరు వలన పార్టీ కి నష్టం జరిగే ప్రభావము కనిపిస్తుందని, కాంగ్రెస్ సీనియర్లు కొందరు మదన పడుతున్నారు. ఇది ఇలా ఉండగా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రస్తుత ఎమ్మెల్యే పై వీరయ్య వర్గం విరుచుకుపడుతుంది. ఎమ్మెల్యే తీరుపై ఇప్పటికే అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లినట్లుగా సమాచారం. వీరయ్య వర్గీయుల విమర్శలను వెంకట్రావు తన రాజకీయ గురువు అయిన మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం స్పందన ఎలా ఉంటుందో వేచి చూద్దాం.

# యూరియా అందేదెన్నడో..

మొదటి పేజీ తరువాయి

ఒక వైపు జిల్లాలో ఎరువుల కొరత లేదంటూనే మరో వైపు పంటల సాగులో మార్పులు చేసుకుంటూ ఎరువుల వాడకాన్ని తగ్గించాలంటున్నారు అధికారులు. రైతులను గందరగోళం చేస్తున్నారు మార్కెట్ లో ఎరువులు సరిపడా ఉంటే రైతులు ఎందుకు ఆందోళన చెందుతారు? ఎందుకు ఎరువుల దుకాణాల వద్ద క్యూ కట్టాల్సి వస్తుంది? అంటున్నా రైతన్నలు ఎన్ని ఎకరాలున్నా నెలకు ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తా ల ఎరువులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నాయి. మరో వైపు డిమాండ్ ను బట్టి ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లాలో తల్లాడ, చింతకాని, కూసుమంచి , వైరా, కొణిజర్ల, తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రైతులు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. కనీసం రైతు ఒక్కొంటికి కనీసం 10బస్తాలు ఇస్తే తప్పా పంటలను కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆందోలన చెందుతున్నారు. ఈనెలలోనే బాగా వర్షాలు పడుతుండడంతో పంటల సాగు ఊపందుకున్నది. జిల్లాలో ఈ వానాకాలంలో సుమారు అయిదున్నర లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు చేసే అవకాశం ఉంది. ఇప్పటి వరకు మూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. 2.83 లక్షల ఎకరాల్లో వరి, 2.21లక్షల ఎకరాల్లో పత్తి, 71 వేల ఎకరా మిర్చి, 25 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్, 32 వేల ఎకరాల్లో మామిడి, 15 వేల ఎకరాల్లో పెసర. 2 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు ఉంటుందని వ్యవసాయ శాఖాధికారులు అంచనాలు రూపొందించారు.. వీటి కోసం 54,826 మెట్రిక్ టన్నుల యూరియా, 17,466 టన్నుల డీఏపీ, 13,766 టన్నుల ఎంఓపీ. 58,594 టన్నుల ఎన్పీకే. 44,84 టన్నుల ఎస్ఎస్పీ అవసరం అవుతాయని అంచనా వేశారు. కానీ జూలై వరకు 14,654 టన్నులు యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 10359 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది.. దీంతో డిమాండ్ కు పంటల సాగుకు మధ్య తేడా ఉండడంతో క్షేత్ర స్థాయిలో రైతుల్ని ఎరువుల కొరత మరింత ఆందోళనకు గురి చేస్తోంది. సీజన్ ఆదునులో ఎరువులు లభ్యం కాకపోతే పంటలను కాపాడుకోలేమనే ఆందోళన రైతుల్ని కలవరపెడుతుంది. జిల్లాలో ముగ్గురు మంత్రున్నారు. వ్యవసాయ శాఖా మంత్రి కూడా మన జిల్లాలోనే ఉన్నారు. అయినా ఎవరూ ఏమి చేయలేని సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ విషయమై కేంద్రానికి లేఖ రాశారు. మరి అప్పటి దాక రైతుల పరిస్థితి ఏమిటన్నది మిలియన్ దాలర్ల ప్రశ్న గా మిగిలింది. ఏప్రిల్ నుంచి జులై వరకు మొత్తం 6.60 లక్షల టన్నులు రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సి ఉండగా కేవలం 4.23లక్షల టన్నుల ఎరువులే వచ్చాయి. ఇంకా ఇప్పుడు కేవలం 1.45లక్షల టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయంటున్నారు. ఇవి ఆగస్టు మొదటి వరకు సరిపోతాయని అంటున్నారు.

ఈలోపు పెరిగిన డిమాండ్ మేరకు ఎరువులు సరఫరా కాకపోతే రైతులు మరింత ఇబ్బంది పడే అవకాశం ఉండంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు జిల్లాలో డిమాండ్ కు తగిన విధంగా ఎరువులు సరఫరా జరిగేలా చేసి, పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు..

### తల్లాడ మండలంలో సమస్య ...

తల్లాడ మండలంలో 9500 ఎకరాలలో పత్తి, 13000 ఎకరాలలో వరి పంట వేశారు. ఈ రకంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం కనీసం 929 టన్నుల యూరియా రైతులు అవసరం...

కానీ ఇప్పటివరకు 520 టన్నులు మాత్రమే సరఫరా అయింది. త్వరలో సుమారు 150 టన్నులు వస్తుందంటున్నారు..ఒక ఎకరం ఉన్న రైతుకి ఒకటి లేదా రెండు, అంతకంటే ఎక్కువ ఎకరాలున్న రైతులకు రెండు కట్ల కంటే ఎక్కువ ఇవ్వటం లేదు. దీని వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. పట్టా ఉండాలనే నిబంధన పెట్టడం వల్ల క్షేత్ర స్థాయిలో సమస్య తలెత్తుతోంది.

# జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఎల్లయ్య





అశ్వపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో జరిగిన మూడో మహాసభలో రెండోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా రేసు ఎల్లయ్య, కౌన్సిల్ సభ్యులుగా గొగ్గెలకృష్ణ, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం వారి ఎన్నిక పట్ల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే ఎల్లయ్యకు సిపిఐ నాయకులకు దక్కిన గౌరవానికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలసిన మహమ్మద్ ఇబ్రహీం

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నూతన సీఐ తాటిపాముల సురేష్ ను ఇందిరమ్మ ఇండ్ల ఏడవ వార్డు సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఇల్లందు మండలంలో శాంతి భద్రతల కు ఇలాంటి భంగం లేకుండా సిఐ కాపాడుతారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 28, జూలై, 2025

# ఘనంగా గురుత్వ వార్షికోత్సవ వేడుక



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని పునీతులు పేతురు, పౌలు చర్చి విచారణ గురువు ఐదవ గురుత్వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్ తెలిపారు. వేడుకకు గుండాల, ఆళ్లపల్లి జిన్నెలగూడెం, మర్కోడు గ్రామాల్లోని క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం దివ్యబలి పూజను ఫాదర్ జేసు ప్రసాద్, ఉపగురువు, అరుణ్ కుమార్ లు సమర్పించారు. అనంతరం ఫాదర్ జేసు ప్రసాద్ ఐదవ గురుత్వంలో ప్రవేశించిన నేపథ్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విచారణలోని పలు సంఘాల క్రైస్తవుల ఆధ్వర్యంలో ఘనంగా పట్టుశాలవలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ సుపీరియర్ ప్రశాంత, సిస్టర్ డామరీస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు రాంబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, ఉపదేశలు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని, యూత్ జీవన్, నవీన్, మహేష్, సందీప్, జొజి, ఉదయ్, శ్రీకాంత్, మహిళలు సులోచన, రుక్మిణి, లలిత, అన్నపూర్ణ, ప్రశాంతి, రాజి, మంగ, సునీత, కుమారి, జయమ్మ, ఏసుమని, రాంభాయ్, శ్రీలత, కనకలక్ష్మి, రమణ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే....

**జలమాయం అవుతున్న రోడ్లు**

**పట్టించుకోని అధికారులు**

**వెంటనే మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు**





**చంద్రగుండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని పోకల గూడెం ప్రధాన రహదారి చిన్నచినుకు పడితే చిత్తడిగా మారుతుంది చిన్నపాటి వర్షానికి బురద మయంగా రోడ్లు మారుతుంది. దీంతో రోడ్డుపై ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ విషయంపై గతంలో పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకునే వారే కరువయ్యారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును మరమత్తు చేయాలని పోకలగూడెం గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా సి.ఆర్.పి.ఎఫ్ బెటాలియన్ 87వ వార్షికోత్సవ వేడుకలు





**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్నటువంటి యటపక మండలంలోని సి.ఆర్.పి.ఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో 87వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో, బెటాలియన్ అధికారులు సైనికులు అమరవీరులకు నివాళులర్పించారు, ఆ తర్వాత కమాండెంట్ క్వార్టర్ గార్డ్‌లో సెల్యూట్ స్వీకరించి, వివిధ రంగాలలో సిఆర్పిఎఫ్ సాధించిన విజయాల గురించి, మార్చి 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం గురించి చెప్పి, హాజరైన సైనికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీని తర్వాత, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో పాటు కిష్టారాం డబ్బామార్కలలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దీనిలో ప్రస్తుత అధికారులు, సబార్డినేట్ అధికారులు జవాన్లతో పాటు, స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ చొరవను స్థానిక ప్రజలు ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ వాస్తవ, డాక్టర్ సుమిత్ సెహగల్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్‌శర్మ, అన్ని అధీన అధికారులు సైనికులు సమావేశమయ్యారు.

# రోడ్డు అంచున దుకాణాలు.... పొంచి ఉన్న ప్రమాదం...





మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రహదారి అంచున ఉన్న చిన్న ఖాళీ స్థలం (ఆర్ అండ్ బి) కూడా వదలకుండా డబ్బే ప్రధానంగా లాభాలే ధ్యేయంగా చిరు వ్యాపారులకు అప్పగించింది. కిరాణా, టీ స్టాల్, హోటల్, కూల్డ్రింక్, పూల దుకాణం వంటి చిరు వ్యాపారాల నిర్వహణకు టెండర్ల ద్వారా ఆర్టీసీ యాజమాన్యానికి నిర్వాహకులు భారీగానే అద్దెలు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. లాభార్జనే ధ్యేయం.. అద్దె పైసల ఆరాటమే తప్ప దుకాణాల భద్రత ప్రమాణాలు, నిర్వాహకుల వినియోగదారుల రక్షణను ఆర్టీసీ యాజమాన్యం విస్మరించిందని విమర్శలు వినిపిస్తున్నాయి. వియ్యం బంజర్ ఆర్ టి సి బస్టాండ్ ఎదురుగా రోడ్డున అంచున రోడ్డు మార్జిన్ లో కేటాయించిన దుకాణాలు ప్రమాదం అంచున ఉన్నాయి. వాహనాల డ్రైవర్లు ఏమాత్రం అలసత్వం వహించిన దుకాణాల పైకి నేరుగా వాహనాలు దూసుకుని వచ్చే ప్రమాదం లేకపోలేదు. విజయవాడ నుండి చత్తీస్గడ్, హైదరాబాద్ వయా సూర్యాపేట నుండి విశాఖపట్నం వంటి మహానగరాలకు రెండు జాతీయ రహదారులలో నిత్యం వేలాదిగా భారీ రవాణా వాహనాలు, ఇతర చిన్న తరహా వాహనాల రవాణాకు వియం బంజర్ రింగ్ సెంటర్ జంక్షన్ గా ఉంది. రింగ్ సెంటర్ నుండి విజయవాడ వైపు వెళ్లే రహదారికి, ఖమ్మం వైపు వెళ్లే రహదారికి అంచున వియం బంజర్ బస్టాండ్ ఉంది. ఆర్టీసీ యాజమాన్యం బస్టాండ్ కి ఆవరణంలో తిరువూరు, ఖమ్మం వైపు రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి టెండర్ల ద్వారా షాపులను నెలవారి అద్దెకు కేటాయించారు. అసలే ఇరుకైన రింగు సెంటర్ ఆపైన భారీ వాహనాల రవాణా... ఆదమరిస్తే అంతే సంగతులు. ఈ మధ్య కాలంలో ఈ ప్రదేశంలో అనేక ప్రమాదాలు సంభవించాయి. గతంలో పాత ఇనుము లోడు వెళ్తున్న లారీ బోల్తా పడి బస్టాండ్ ఎంట్రన్స్ లో దుకాణాలు ధ్వంసం అయ్యాయి. రాత్రి సమయంలో కావడంతో జన సమాచారం లేక పోవడం ఎటువంటి ప్రాణ హాని జరగలేదు. కొన్ని సంవత్సరాల క్రితం రింగ్ సెంటర్లో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు ఒకరి ప్రాణాలను బలికొంది. రెండు రోజుల క్రితం లారీ అదుపుతప్పి షాపింగ్ కాంప్లెక్స్ లోకి దూసుకు వెళ్లడంతో ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. వర్షం పడి రోడ్డు మీద మనుషులు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సత్తుపల్లి వైపు వెళ్లే రింగ్ సెంటర్ లోని ఫాన్సీ షాపులోకి పలుమార్లు లారి దూసుకెళ్లిన ఘటనలు వున్నాయి. కొన్ని నెలల క్రితం మహిళను బస్సు ఢీ కొట్టి మృతి చెందింది. తరచూ ప్రమాదాలు ఆ ప్రదేశంలలో మామూలే. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగినా ప్రాణ నష్టం జరగకపోయినా... పరిస్థితి ఎలాగే ఉంటే స్థితిలో ఊహించని ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన కాకుండా ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రెండో రోజూ రెపరెపలాడిన ఎర్రజెండా

**అశ్వరావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న బిజేపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీశ్రీ ఫంక్షన్హాల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహా సభలు రెండో రోజు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందుత్వ ఎజెండాను దేశప్రజలపై బలంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజకీయాలను మోడినర్కార్ భ్రష్టు పట్టిసోందని, రాజకీయ పబ్బం గడుపుకునేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల ఎన్నికల సంఘాన్ని సైతం పావుగా వాడుకుంటున్నారని శికులు మండిపడ్డారు. ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు లను చంపుతున్నారని, వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తామంటూ కేంద్ర హెూమ్శాఖా మంత్రి అమీషా అంటున్నారన్నారు. ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బిజేపి పనిచేస్తోందని, మేధావులు, కవులు, కళాకారులపై కూడా కత్తికడుతున్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులపై పగపట్టి అనిచి వేయాలనే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. నేడు చట్టసభల్లో అంతా ధనికేలు ఉన్నారని, డబ్బులు వెదజల్లి ఓట్లు కొనుగోలు చేసే విధానానికి బిజేపి ముందజంలో ఉందని, బిజేపి బిహార్ ఎన్నికల సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట సుమారు 60 లక్షల ఓట్లను తొలగించారని, మాహారాష్ట్రంలో గెలించేందుకు కొత్త ఓట్లను చేర్చారని, కేంద్ర ఎన్నికల సంఘం సైతం బిజేపీ కనుసన్నల్లో వని చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్, సాబీర్ పాషా 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక



సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కె సాబీర్ షాషా ఎన్నికయ్యారు. సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానింతులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉధ్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నార. 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటుగా మండల నాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి

**కొత్తగూడెంకలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# రాజుపేట కాలనీలో సిసి రోడ్డులు,సైడ్ డ్రైన్లు నిర్మించాలి..

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ డిమాండ్..





**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణం 20వ వార్డు రాజుపేట కాలనీలో సీసీ రోడ్డులు సైడ్ డ్రైనులు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.సిపిఎం 20 వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై అధ్యయనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాలనీలోని పలు ప్రాంతాలు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ రాజుపేట కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని,సైడ్ డ్రైన్లు నిర్మించాలని గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు నిధులు కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. డ్రైన్లు లేకపోవడంతో వర్షపు నీరు మురుగునీరు అంతా రోడ్లపై చేరి దుర్వాసన వస్తుందన్నారు. కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు,చెట్లు పెరిగిపోయి విష పురుగులు ఇండ్లలోకి చేరుతున్నాయని, వాటర్ ట్యాంకు మీటర్ వద్ద తుప్పలు బాగా పెరిగి మోటర్ ఆన్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే వాటిని తొలగించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.వెంటనే గ్రామపంచాయతీ నిధుల నుండి రాజపేట కాలనీలో సైడ్ డ్రైన్లు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుల గాని రమేష్, ఎంవిఎస్ నారాయణ, కనకశ్రీ, శాఖ కార్యదర్శి గడ్డం నాగలక్ష్మి, సభ్యులు హైమావతి, చుక్కమ్మ, రమణయ్య, చోటిమా, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల చెరువు తూములు తీసిన ఆయకట్టు రైతులు



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)–** మండలంలోని కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధ సాగునీటి వనరైన తుమ్మలచెరువులో 14 అడుగులు నీరు వచ్చి చేరినందున ఖరీఫ్ సీజన్ కొరకు ఆయకట్టు రైతులు ఆదివారం తూములు తీశారు. తుమ్మల చెరువులో నీరు సరిపడు రానందున ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా చివరి భూములకు అందే విధంగా రైతులు సహకరించాలని కోరారు. తుమ్మల చెరువు కింద గల మూడు ప్రధాన కాలువైన కుందారం,చదలవాడ,ఊరవాయ కాలువల కింద రైతులు కాలువలను శుభ్రంగా చేసుకొని వీటిని వృధా చేయకుండా ఆయకట్టు భూములకు అందే విధంగా చూడాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆయకట్టు రైతులు బద్దం వెంకట్ రెడ్డి, రుణబోతుల రామ్ రెడ్డి,పుల్సాని సత్యనారాయణ రెడ్డి, మారాసు సత్యనారాయణ,ముద్దం సైదిరెడ్డి, దండి నాగేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా శ్రావణ మాస బోనాలు

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

### పల్లకి మోసి, బోనమెత్తిన కొత్వాల

### వివిధ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె - సారె



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** పాత పాల్వంచ గడియకట్ట లోని పేరొందిన మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసము మొదటి ఆదివారం బోనాలు ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం నుండే ఆలయ పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలా దేవి దంపతులు పూజలు చేశారు.

**పాత పాల్వంచ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె - సారె**

మైసమ్మ తల్లి బోనాలు సందర్భంగా పాతపాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, షిర్డీ సాయి బాబా దేవాలయాల నుండి పూజారులు కందాల ఆనంద కుమారాచార్యులు, దినకరశాస్త్రి, సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో అమ్మ వారికి చీరె – సారె సమర్పించారు. శ్రావణమాసపుబోనాల సందర్భంగా పాత పాల్వంచ మహిళలతో కలిసి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అమ్మవారి పల్లకి మోసారు. బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ క్రాంతి మురారి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదాసి వెంకటేష్, ముత్యాల కోటేశ్వరరావు, అగ్నిమండల భాస్కర్, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యానాయక్, పాశం నాసరయ్య, బొందిల శేషగిరి రావు, ఎనగందుల సాంబయ్య, కిలారి భవానీశంకర్, బట్టు లింగయ్య, నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి, మణికంఠ, భాగం రాంబాయమ్మ, లక్ష్మణ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,చిన్నపండు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా ఏకగ్రీవ ఎన్నిక




### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్బా బ్జి

**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎస్ కే సాబీర్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా ఎన్నిక కావడం పట్ల సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావుతోపాటు కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి బాబ్జి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పాషా నాయకత్వంలో జిల్లాలో పార్టీ అభివృద్ధి చెందుతుందని బాబ్జి ఆయన అన్నారు.

# అవార్డులను రివార్డులుగా మార్చుకున్న సురేష్ బాబు, తోటమల్ల




### బంగారునంది ఆల్ ఇన్ ఒన్ అవార్డుకి ఎంపిక..

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం పట్టణానికి చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, సాహితీవేత్త, మోటివేషనల్ స్పీకర్ సురేష్ బాబు ,తోటమల్ల మరో పురష్కా రానికి ఎంపిక య్యారు. హైద్రాబాదుకి చెందిన రుద్ర బెస్టు హెల్పింగ్ ఫౌండేషన్ వారు సురేష్ బాబు,తోటమల్లను బంగారు నంది ఆల్ ఇన్ అవార్డు ప్రకటించి ఈ మేరకు ఆహ్వానాన్ని పంపించారు.వివిధ రంగాలలో అత్యున్నత ప్రతిభ కనపరుస్తున్న ఈయనను ఈ అవార్డుకు ఎంపిక చేసారు. ఆగస్ట్ 10 వ తేదీన హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీ లోని శ్రీ సత్యసాయి నిగమగమం నందు సినీప్రముఖుల ద్వారా అందుకోనున్నారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ అవార్డులు బాధ్యతలను మరింత పెంచుతాయని అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.ఈయన కు బంగారు నంది అవార్డు రావడం పట్ల పిఆర్టియూ రాష్ట్రనాయకులు ధనుకొండ శ్రీనివాసరావు ,కృష్ణ ,పటేల్ లక్ష్మి నారాయణ ,పొడపాటి శ్రీనివసరావు లు హర్షం వ్యక్తం చేసారు.

# పోకల గూడెంలో ఘనంగా తీజ్ వేడుకలు



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని పోకలగూడెం గ్రామం లో ఆదివారం గిరిజనుల సాంస్కృతిక పండుగ అయిన తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు,యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు.

### తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు...

లంబాడ గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బంజార సభ్యులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడిపాడారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ చందర్,మాజీ ఎంపీటీసీ గుగులోత్ మీనా,ధర్మసోత్ హరియా,భాదవాత్ శంకర్,గుగులోత్ శంకర్,గుగులోత్ కిషన్,బాణోత్ స్వామి,గుగులోత్ కృష్ణ, అ వివిధ పార్టీలకు చెందిన వారు వేడుకల్లో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహా గర్జనకు ఆహ్వానం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఆగస్టు 3వ తేదీన హైదరాబాదులో జరగబోయే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహాగర్జనకు రావలసిందిగా స్థానిక ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య సంఘం అశ్వరావుపేట నియోజకవర్గం కన్వీనర్ బిక్కబళ్ళ సుధాకర్ ఆదివారం ఆహ్వాన పత్రికను స్థానిక వాసవి భవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా జరగబోయే రాజకీయ రణభేరి మహాగర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దారా ప్రసాద్ (డిపి) సెక్రటరీ వెంకటేశ్వరరావు, కోశాధికారి సాయిరాం, కన్వీనర్ సుధాకర్, లక్ష్మీనారాయణ, వినోద్, పోసి, ప్రదీప్, చక్రధరరావు, తదితర ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాద్రి బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం

## శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న భద్రాద్రి బ్యాంక్

## -బ్యాంక్ 28వ మహాజన సభలో వక్తలు






ఖమ్మం (సూర్య బ్యూరో):
భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం 27 జులై 2025 ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు ఖమ్మం, దాబాల బజార్ లోని వాసవీ కళ్యాణ మండపం లో కన్నుల పండువలా జరిగింది. ఈ మహాజన సభకు బ్యాంకు వాటాదారులు హాజరుకాగా బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు విచ్చేశారు. విశిష్ట అతిథిగా జాఇంట్ రిజిస్ట్రార్ మరియు జిల్లా సహకారశాఖ అధికారి శ్రీ గట్టు గంగాధర్ పాల్గొన్నారు. బ్యాంక్ వైస్ చైర్మన్లు సన్నె ఉదయ్ ప్రతాప్ మరియూ వేములపల్లి వెంకటేశ్వర రావు రిసెప్షన్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.ముందుగా ఈ సభకు అధ్యక్షత వహించిన బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ వార్షిక నివేదికను మరియూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన బడ్జెట్ ను సభ్యుల ముందు ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గత 28 సంవత్సరాలుగా బ్యాంక్ ఎలా అభివృద్ధిపథంలో నడుస్తుందో సభ్యులకు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ముగిసిన మార్చ్ 31 నాటికి డిపాజిట్లు రు.598.96 కోట్లుగానూ ఋణములు రు.365.99 కోట్లు గానూ బ్యాంక్ నికర లాభం రు.880.31 లక్షలు గానూ ఉన్నవని తెలిపారు. బ్యాంక్ ప్రారంభం నుండీ ఋణవితరణయే కాకుండా ఇచ్చిన ఋణాలను వసూలు చేసుకోవడంలోనూ ముందున్నదనీ, బ్యాక్ యొక్క నిరర్ధక ఆస్థుల శాతం ఎప్పుడూ నిల్ గానే ఉండి మంచి ప్రగతిని సాధిస్తున్నదనీ తెలిపారు. బ్యాంకు ఈ సంవత్సరంలో 4 క్రొత్త శాఖలు మరియు ఏప్రిల్ లొ రెండు శాఖలు ప్రారంభించి ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించినదనీ రాబోవు రోజులలో మరిన్ని శాఖలను ప్రారంభిస్తామనీ తెలిపారు. త్వరలోనే మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ గా అనుమతులు పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూడా బ్రాంచ్ లు ప్రారంభిస్తామనీ ఆయన తెలియజేశారు. మొత్తం 23537 మంది సభ్యులతో ముస్ముందుకు పోతున్నదని తెలియజెసారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ క్రమశిక్షణతో అంచలం చలుగా ఎదుగుతూ రాష్ట్రం లోని అర్బన్ బ్యాంకులలో ఒక అగ్రగామి బ్యాంకుగా ఎదిగిందనీ అన్నారు. బ్యాంక్ చైర్మన్, ఇతర పాలకవర్గ సభ్యులు సక్రమమైన చర్యలను సకాలంలో తీసుకుంటూ వాటిని సిబ్బంది సక్రమంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతోనే భద్రాద్రి బ్యాంక్ యొక్క విజయ పరంపర కొనసాగుతున్నదని ఆయన అభినందించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న జాఇంట్ రిజిస్ట్రార్ మరియు జిల్లా సహకారశాఖ అధికారి జిల్లా సహకార సాఖాధికారి గట్టు గంగాధర్ మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ ఖమ్మం జిల్లాకే తలమానికంగా నిలచిందనీ 1997 అక్టోబర్ 4 న ప్రారంభమైన బ్యాంక్ అంచలంచలుగా ఎదుగుతూ ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించడం అభినందనీయమనీ కొనియాడారు. ముందు ముందు కూడా ఈ బ్యాంక్ ఎంతోమందికి ఆర్ధికంగా ఉపయోగపడాలనీ ఆకాంక్షించారు.

బ్యాంక్ వైస్ చైర్మన్ మరియూ ఆహ్వాన సంఘం సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ మనందరి బ్యాంకు గా జనం భావించుకుంటున్నారనీ, అనతి కాలంలోనే ఇది అందరి బ్యాంకుగా గుర్తింపు పొందినదనీ, బ్యాంకు ను అభివృద్ధిపథంలో నడపడంలో పాలకవర్గం, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియూ ఉద్యోగుల సహకారం, కృషి ఎంతో ఉందనీ తెలియజేశారు.బ్యాంక్ మరొక వైస్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ బ్యాంకు ప్రజల ఆర్థిక అవసరాలకే కాకుండా సమాజిక బాధ్యతగా సమాజంలోని అనేకమంది పీడితులకు అండగా నిలుస్తూ ఇతోధిక సేవలను అందిసు_న్నదనీ, వరదబాధితులకు, మున్నేరు ముంపు బాధితులకు ఇలా అనేకమంది బాధితులకు అందగా నిలుస్తూ ముందుకు సాగుతున్నామనీ తెలియజేశారు.బ్యాంక్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి శ్రీ దాసరి వేణుగోపాల్ గారు బ్యాంక్ యొక్క అభివృద్ధినీ, రాబోయే కాలంలో తీసుకొనబోయే చర్యలనూ సభ్యులకు సవివరంగా తెలిపారు. విచ్చేసిన వాటాదారుల సందేహాలకు వివరంగా సమాధానాలు చెప్పారు.ఈ కార్యక్రమం లో బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, బులుసు సాంబమూర్తి, మద్ది పిచ్చయ్య, రాజ్ పురోహిత్ చెన్ సింగ్, వై.వి.యస్. రావు, రంగా నాగ శ్రీనివాస రావు, దారా జీవన్ రాం, శ్రీమతి కర్లపూడి



నర్మద, శ్రీమతి కపిలవాయి జయప్రద, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు సి.జి. శాస్త్రి, పైడిమఱ్ఱి సత్యనారాయణ, ప్రొఫెసర్ పసుమర్తి మధుసూధన రావు, బ్యాంక్ అన్ని శాఖల మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.వి.ఎస్. ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

**-గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి -పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలుపై మండల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి, -తరుణ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి, -ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డి ఎల్ పి ఓ రాంబాబు**







బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్సీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రామారావు, డి ఎల్ పి ఓ రాంబాబు లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న డ్రై డే, ప్రత్యేక ఫీవర్ సర్వే కార్యక్రమాలను ఆదివారం పరిశీలించారు. ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు బోనకల్, ముష్టికుంట్ల గ్రామాలను సందర్శించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రికార్డ్, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ముష్టికుంట గ్రామంలో జరుగుతున్న ఇంటింటి ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఫీవర్ కేసును ఆన్లైన్ చేసి అప్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వే ద్వారా జ్వరాలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. వైద్య సిబ్బంది ఫీవర్ సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లి వారి వివరాలతో పాటు జ్వరం లక్షణాలున్న వారికి అవసరమైతే ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ రామారావు మాట్లాడుతూ ఈ సీజనలో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాపించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు ప్రబలడానికి దోమలే కారణమని ఆ దోమలు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బోనకల్, తూటికుంట్ల గ్రామాల్లో డ్రై డే, ఫీవర్ సర్వే కార్యక్రమాలను డిఎల్పిఓ రాంబాబు ఎంపీడీవో రమాదేవితో కలిసి పరిశీలించారు. బోనకల్ గ్రామంలోని ఎన్ఎస్పి కాలువ లోని చెత్తాచెదారాన్ని తొలగించాలని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కి సూచించారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. వివిధ షాపుల వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే పంట కాలువలలో చెత్తాచెదారం వేస్తే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెత్తాచెదారాన్ని పంచాయతీ ట్రాక్టర్ లోనే వేయాలన్నారు. తూటికుంట్ల గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జ్వర లక్షణాలు ఉన్న వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రజలకు ఆరోగ్య విషయాలపై వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో డ్రై డే, ఫీవర్ సర్వే వంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సంబంధిత మండల అధికారులు నిరంతర పర్యవేక్షించే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల ప్రాథమిక వైద్యాధికారి వేముల ప్రవంతి, ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, బోనకల్, ముష్టికుంట్ల పంచాయతీ కార్యదర్శులు కోలా రాజేశ్వరి, సైదులు,ఏఎన్ఎంలు సరస్వతి, మేరీ, మల్టీ పర్పస్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇచ్చింది:కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీమతి కల్వ సుజాత

వైరా సూర్య మేజర్ న్యూస్:ః





ఆర్యవైశ్యులకు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని రకాలుగా అండ దండలు గా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం గాని తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కల్వ సుజాత అన్నారు స్థానిక హరిహరసత అయ్యప్ప స్వామి మండపం నందు నందు జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యుల రాజకీయ చైతన్య ఆత్మీయ సమ్మేళనం నందు ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా తాను అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని నిరుపేద ఆర్యవైశ్యులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని రాజీవ్ యువ వికాస్ అందేటట్లు చూస్తానని ధైర్యంగా మన హక్కుల కోసం మనం పోరాడాలని మన నిష్పత్తి ప్రకారం మనకు రాజకీయ సీట్లు కల్పించాలని రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అత్యధిక సీట్లు ఇప్పించాలని ఆర్యవైశ్య యువత రాజకీయాల్లోకి రావాలని తన వంతు కర్తవ్యం గా ఎక్కడినుండి ఏ ఆర్యవైశ్యుడు పోటీ చేసిన తాను వచ్చి వారి తరఫున ప్రచారం చేస్తానని ఆమె తెలియజేసినారు. వైరా శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్,మాట్లాడుతూ తాను మొదటి నుండి ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటున్నానని తాను ఈరోజు స్థానంలో ఉండటానికి ఆర్యవైశ్యులు యొక్క సహాయ సహకా రాలు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఎన్నటికీ నేను వారిని మర్చిపోను అని ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ నుండి రాకేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా ఆర్యవైశ్యుల కోసం కృషి చేయాలని తద్వారా మాత్రమే మంచి ఫలితాలను సాధించగలుగుతామని ఉన్నతమైన పదవులు లభిస్తాయని రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఆర్యవైశ్యులం కలిసి పోరాడుదాం అని 10 సీట్లు గెలిపించుకుందామని ఇప్పటికే ప్రభుత్వాలు ఆర్యవైశ్య కార్పొరేషన్ల కోసం స్థలాలు కేటాయించారని వాటి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేసినారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి ఆర్య వైశ్యులు రాజకీయాల్లోకి ముందుకు రావడం లేదని వెనుక ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇకనుండి అయినా ముందుకు వస్తే కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల వాళ్లకి అండగా ఉంటుందని రాజకీయాల్లో ముందుకు వచ్చిన శ్రీ కొణిజేటి రోశయ్య గారికి ఎన్నో పదవులు ఇచ్చి ముఖ్యమంత్రిని గవర్నర్ ని ఆర్థిక మంత్రిని చేసిందని రాబోయే ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్యులకు తగిన స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కోడుమూరి దయాకర్ వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్. శీలం నర్సిరెడ్డి. కట్ల రంగారావు, సీతారాములు, కొప్పురావూరి వెంకటేశ్వరరావు రంగా జనార్ధన్ మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్ పెనుగొండ ఉపేంద్రరావు మీట్టపల్లి శ్రీనివాసరావు తాడికొండ రాము అనుమోలు భాస్కరరావు గుండెల రవికుమార్ రాయల నాగేశ్వరరావు మైలవరపు శ్రీను కొప్పురావూరి శబరి వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు రాయల ఈశ్వరి మిరియాల నాగశ్రీలత పెండ్యాల రోజా మిట్టపల్లి మంజుల అనుములు కుమారి గుండెల శబరి తదితరులు పాల్గొని ఆర్యవైశ్యుల ఐక్యత కు అందరూ కృషి చేయాలని కొని ఆడినారు

# పట్టా ఉన్న రైతుకే యూరియా

**-ఒకరికి రెండు బస్తాలే**

**-ఎకరం ఉంటే ఒకటే యూరియా బస్తా**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





రైతే దేశానికి వెన్నెముక.. రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు.కానీ రైతులు మాత్రం పంటలు పండించాలంటే అరిగోస పడుతున్నా రు.వేసిన పంటలను ఎరువులు వేసి కాపాడుకుందామంటే యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లాడ మండలంలో రైతులు 9500 ఎకరాల్లో పత్తి సాగు చేయగా,13000 ఎకరాలలో వరి పంటను వేశారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం మండ ిలానికి సుమారు 929 టన్నుల యూరియా అవసరమండగా ఆదివారం నాటికి 520 టన్నులు మాత్రమే యూరి యా సరఫరా అయింది. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం సోమవారం నాటికి మరొక 150 టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉంది.ఈ యూరియాని చిన్న,సన్నకారు రైతులకు ముందుగా అందించాలనే ఆలోచనతో అధికారులు పెడుతున్న నిబంధనలు అక్కడక్కడ గొడవలకు కారణం అవుత ున్నాయి.తల్లాడ,గంగదేవి పాడు సహకార సంఘాలలో కొన్ని నిబంధనలతో అధికారుల పర్యవేక్షణలో రైతులకు యూరియాను అందిస్తున్నారు.పట్టా ఉన్న రైతుకే యూరియా ప్రభుత్వం జారీ చేసిన పట్టా ఉన్న రైతుకే యూరియాను ఇస్తామని అధికారులు నిబంధన పెట్టడంతో, ఎక్కడో ఉన్న పట్టా రైతులు సొసైటీ వద్ద కు రాకపోవడం,కౌలు రైతులకు యూరియా ఇవ్వకపోవడంతో అక్కడక్కడ రైతులు గలాటా సృష్టిస్తున్నారు.

**ఒకరికి రెండు బస్తాలే...**రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్న ఒకరికి రెండు బస్తాల యూరియానే ఇస్తున్నారు.రైతుకు ఇంకా యూరియా కావాలంటే వచ్చే నెలలోనే తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ఇచ్చే రెండు బస్తాల కోసం రైతులు సహకార సంఘాల వద్ద ఉదయం నుంచే పడిగాపులు కాస్తున్నారు.అయినా యూరియా బస్తాలు వచ్చేసరికి సాయంత్రం అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సహకార సంఘాల్లోనే యూరియా బస్తాలు..**ఒకరికి రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వాలని నిబంధనతో రైతుల యొక్క ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక జిరాక్స్‌లతో సహకార సంఘాల వద్ద బారులుదీరుతున్నారు.పైగా ఈ పాస్ మిషన్ లో బయోమెట్రిక్ విధానంలోనే యూరియా విక్రయం జరుగుతోంది.ఇన్ని నిబంధనలతో ఎరువు దుకాణాల్లో యూరియా విక్రయించడానికి దుకాణదారులు ముఖం చాటేస్తున్నారు.దీంతో రైతులు సహకార సంఘాల కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు.కొన్ని చోట్ల రైతులు తమ గ్రామం దాటి కనీసం ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సంఘాల వద్దకు వెళ్లి యూరియా కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

## బోనకల్ లో డెంగ్యూ కేసు నమోదు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద గల ఓ ఇంట్లో నివాసం ఉంటున్న యువకుడికి డెంగ్యూ పాజిటివ్ వచ్చి చికిత్స పొందుతున్న అంశం మండలంలో చర్చానీయంశ ంగా మారింది. హైదరబాద్ లో ఉన్న త విద్యను అభ్యసిస్తున్న యువకుడికి జ్వరం రావడంతో వారం రోజుల క్రితం బోనకల్ లో ఇంటికి వచ్చా డు. బోనకల్ పీహెచ్సీకి వెళ్లి బ్లడ్ శాంపుల్ ఇవ్వగా డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారణ అయింది.

వైద్యులు వైద్య సేవలందించడంతో పాటు ఇంటి వద్ద తగు జాగ్రత్తలు తీసుకో వడంతో అతడి పరిస్థితి నిలకడగా ఉంది. దీంతో వైద్య, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన బృం దాలు ఆదివారం సెలవు దినం ఐన ప్పటికి గ్రామాల్లో పారిశుద్య పను లను పరిశీలించారు. ప్రతిరోజు జ్వ రాలకు సంబందించి సర్వే రికార్డు లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మండలంలో కొత్తగా డెంగ్యూ కేసులు నమోదు కానప్పటికి ముందు జాగ్రత్తగా గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై జిల్లా అధికారులు మండల అదికారులకు దిశానిర్దేశం చేశారు.

## పల్లె దవాఖానకు నూతన భవనం మంజూరు చేయాలి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోని పల్లె దవాఖాన కు నూతన భవనం మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ గ్రామ నాయకులతో కలిసి ఆయన గ్రామంలోని పలు వీధులను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పల్లె దవాఖాన శిధిలావస్థకు చేరిందని ఇట్టి దవాఖానికి వచ్చే రోగులు భయాందోళన చెందుతున్నారన్నారు. నూతన పల్లె దవాఖాన ఏర్పాటు దిశగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు కు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, డి హెచ్ పి ఎస్ నాయకులు కాకటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన నేతలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 27)సింగరేణి గ్రామంలో బాలాజీ హొటల్ యాజమాని మారబోయిన రామచంద్రయ్య(రాము) కుమారుడు వంశీ పావని ల నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈవేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్,మేదరి వీరప్రతాఫ్(టోనీ),మల్లెల నాగేశ్వరరావు, మహమ్మద్ యాకూబ్అలీ ,తాజుద్దీన్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి, జూలై 27) (కామేపల్లి)ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని ఖమ్మం ఇల్లందు ప్రధాన పై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండలం గిద్దెవారిగూడెం గ్రామానికి చెందిన గూగులోతు రాజశేఖర్,రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామానికి చెందిన కేలోత్ మంగీలాలు కలిసి మోటార్ సైకిల్ పై ఖమ్మం వైపు వెళ్తున్నారు.ముచ్చర్ల కొత్త లింగాల స్టేజి మార్గమధ్యలో నర్సరీ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో రాజశేఖర్ తలకు తీవ్ర గాయాలు కాగా మంగీలాల్ కు స్వల్ప గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న కామేపల్లి పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్లోఆసుపత్రికి తరలించి వాహనాలను స్టేషన్కు తీసుకెళ్లారు.



# సంఘాన్ని బలోపేతం చేసుకుందాం...

- టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు
- ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వారిరువురికి ఘన సన్మానం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే(ఐజేయు) సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుందామని ఆ సంఘం ప్రింట్ మీడియా జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు,మైసా పాపారావు అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల సిపిఐ కార్యాలయంలో వారిరువుకి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. తొలుత జర్నలిస్టులు బొకేలు, సెలవులతో సత్కరించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రభూమి జర్నలిస్ట్ పెరుమల్లపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడారు... ఐ జే యు యూనియన్ కి ఖమ్మం రూరల్ మండలం ఎంతో బలమైన కేంద్రంగా పేర్కొన్నారు. ఈ బలంతో మరింత బలంగా యూనియన్ విస్తరణకు కృషి చేయాలని సంఘం జర్నలిస్టులకు తెలిపారు. జిల్లా కమిటీ నుంచి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. తమను ఆహ్వానించి సన్మానం చేసిన ఖమ్మం రూరల్ మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె. స్వరూప్ చౌదరి ( నేటి దినపత్రిక సూర్య ),ఎన్. రంగారావు( మన తెలంగాణ), బి. అశోక్ ( ప్రజాపక్షం), ఎం. లక్ష్మణ్( నమస్తే తెలంగాణ), కె .రఘురాం( విశాలాంధ్ర), సురేష్ (పోలీస్ నిఘా),బి. కృష్ణ( విశాలాంధ్ర), బి. రాధాకృష్ణ( ఫాస్ట్ న్యూస్) పాల్గొన్నారు.

# నేడే వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్బుల ప్రమాణ స్వీకారం

## -అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు జాల పుల్లారావు





వైరా సూర్య మేజర్ న్యూస్:- వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు జాల పుల్లారావు మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఈరోజు రాత్రి 7 గంటలకు మిట్టపల్లి గార్డెన్స్ లో జరుగుతుందని ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం చైర్పర్సన్ ఉంద్రు శ్యాంబాబు ప్రకటనలో తెలిపారు ప్రమాణ స్వీకారం ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ అమృతవల్లి కోటేశ్వరరావు చేయిస్తారని తెలిపారు క్లబ్బుల నూతన సభ్యులచే ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ యానాల మోహన్ రెడ్డి ప్రమాణం చేయిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేస్తారని విశిష్ట అతిథులుగా వైస్ డిస్టిక్ గవర్నర్ 2 కోడె సతీష్ కుమార్ మాజీ గవర్నర్లు ఆచవరపు రాఘవరెడ్డి పి గోపాల్ రెడ్డి మోత్కూరి మురళీధర్ రావు దార కృష్ణారావును పాల్గొంటారని శ్యాం బాబు తెలిపారు గౌరవ అతిథులుగా డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ చిలుకూరి రామకృష్ణ జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా చైల్డ్ వు డ్ క్యాన్సర్ కోఆర్డినేటర్ కొరకొప్పుల శ్రీధర్ గౌడ్ వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు ప్రమాణస్వీకారం మహోత్సవంలో డాక్టర్ కాపా మురళి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి వైరా లయన్స్ క్లబ్బుల కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా శ్యాం బాబు తెలిపారు

# 'దండి'గా అభినందనల వెల్లువ

## - సిపిఐ జిల్లా నూతన కార్యదర్శి దండి సురేష్‌కు కొనసాగుతున్న శుభాకాంక్షలు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్ కు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. ఈ మేరకు ఆయనను ఎదులాపురం నివాసంలో, వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు, పలు కాలనీవాసులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయుడుపేట, వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ శాఖలు, సాయి బృందావనం , సాయి ప్రభాత్ నగర్, ఆదిత్య నగర్, ఒరుగంటి నగర్, వెంపటి నగర్ కాలనీవాసులు, ఏదులా పురం ప్రైమరీ హై స్కూల్ మధ్యాహ్న భోజనం వర్కర్స్, ఏఐటీసి వర్కర్స్ కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రావుల శ్రీను, పసుపులేటి లక్ష్మయ్య, శ్రీను, అంజి, బాబు, హరీష్, కృష్ణ, ఉదయ్, వెంకన్న, రమేష్, సతీష్, షాబాద్ సైదిరెడ్డి, చంద్రారెడ్డి, నారపొంగు కోటేశ్వరరావు, శ్రీను, రమేష్, పలు కాలనీల వాసులు మామిడి సుదర్శన్ రెడ్డి, బొద్దుపల్లి విశ్వ నాథం, పేరాల నరేంద్రనాథ్ ,గాదెల చంద్రశేఖర్ ,పోడేటి రాఘవరావు, వెంపటి ఉపేందర్, నామ ధనమ్మ ,శేషగిరిరావు, నాగమణి, యుగంధర్ ,రామయ్య సార్, ప్రసాద్, పసుపులేటి, కోటేశ్వరరావు, వెంకట్రావు ,జగన్నాథం, నాగరాజు, మల్లికార్జున్ ,సీతారామయ్య తదితరులు ఉన్నారు.

# కామేపల్లిలో ఘనంగా ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన క్రైస్తవ సోదరులు
- ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్ కామేపల్లి ఆర్.సి.యం చర్చిలో కారేపల్లి విచారణ గురువులు రెవ.ఫాదర్ జి.ప్రవీణ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.ప్రార్థన కార్యక్రమం అనంతరం పంతులు శీలపాక వీర భద్రం సారధ్యంలో క్రైస్తవ సోదరులు ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఫాదర్ చేతుల మీదుగా చిన్నారులు,సంఘస్తు లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఫాదర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చి పంతులు శీలపాక వీరభద్రం ,సంఘస్తులు చిప్ప లపల్లి పుల్లయ్య,శీలపాక శేషయ్య,చిలు ముల ఆనందరావు,చిలుముల శిలువ రాజు,బుట్టి ప్రభాకర్,శీలపాక మహేష్, చిలుముల రమేష్, ఉపేంద్రమ్మ, రీనా, మాగంటి నాగమణి,కురం రాం బాయమ్మ, దొడ్డిగర్ల ఆరోగ్యం,శీలపాక మాధవి,సునీ త,చిప్పలపల్లి నాగలక్ష్మి, చిప్పలపల్లి స్వ రూప,చిప్పలపల్లి ఏసు పాదం, శీలపాక కురపమ్మ,చిలుముల వీరమ్మ, సురేష్,మాగంటి బిక్షం,అచ్చమ్మ,సైదమ్మ, మేదర లక్ష్మి, సుజాత,చిలుముల భాగ్యమ్మ,నాగమ్మ,శీలపాక సత్యవతి తదితరులు పాల్గొని ఫాదర్ ప్రవీణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అమరవీరులకు సిపిఐ జిల్లా నూతన నాయకత్వం నివాళి

- జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డికి పలు శాఖల సన్మానం





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, దారేడు, రామన్నపేట దానవాయిగూడెంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలలో ఉన్న హనుమంతు కృష్ణయ్య తో పాటు పలువురు అమరుల స్మారక స్థూపాలకు పూలమాలు వేసి నివాళు లర్పించారు. అలాగే ఎడవల్లి రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తమ శాఖలకు విచ్చేసిన వారిరువురికి సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, జిల్లా సమితి సభ్యుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శి కలింగి మోహన్ రావు , ఆయా సిపిఐ శాఖల నాయకులు బోజెడ్ల సూర్యం, పిట్ల కృష్ణమూర్తి, రాందాస్ , రామ్మూర్తి, గుగులో శ్రీను, నూకల వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, తేజావత్ కృష్ణ ,గాంధీ, నూకల వెంకటకృష్ణ, జంగాల ఉపేందర్, షాహిన్ ,శారద ,సుజాత ,నూర్జ ,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన లకావత్ గిరిబాబు

-వైరా బిఆర్ఎస్ ఇన్చార్జ్ గా లకావత్ గిరిబాబుకు అవకాశం..?

-మాజీ మంత్రులతో భేటీలో పాల్గొనడంతో ప్రజల్లో చర్చ

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసారు. హరీష్ రావు వైరా నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితిపై గిరిబాబుతో చర్చించారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను హరీష్ రావుకు వివరించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులు గెలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించాలని హరీష్ రావు గిరిబాబుకు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేసిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తా మని తెలిపారు. కార్యకర్తలను సమీకరిస్తూ భవిష్యత్ కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్లి పార్టీపై విశ్వాసాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని హరీష్ రావు సూచించారని గిరిబాబు పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ గా గిరిబాబు నియమిస్తారనె చర్చలు తెరమీదకు రావడం, మాజీ మంత్రులతో లకావత్ గిరిబాబు విస్తృతంగా భేటీల్లో పాల్గొని చర్చల్లో పాల్గొనడంతో..గిరిబాబును వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ గా నియమించబోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే జారే పర్యటన..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -

ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆది వారం మండల కేంద్రంలో పర్యటించి స్థానికంగా షాదీ ఖానా సమీప ంలో జరుగుతున్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు నిల్వ ఉండకుండా దిగువ ప్రాంతానికి ప్రవహించేలా తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న లక్ష్మీ గణపతి లారీ వర్కర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే మందలపల్లి గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన ప్రశాంతి పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్, సాయల నరసింహారావు, రొయ్యల కుమార్,తదితరులు ఉన్నారు.

# విద్యాధరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు గొడుగులు పంపిణీ

లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)-

లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని గంగమ్మ కాలనీ, క్రాంతి నగర్ గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు కొత్తగూడెం విద్యాధరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీదేవిపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాధరి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వర్షంలో ఆదివాసులు తడవకుండా ఉండేందుకు రక్షణగా ఉండే గొడుగులను పంపిణీ చేసినట్లు వివరించారు. వర్షంలో తడవడం వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున, ఆదివాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గొడుగులను పంపిణీ చేసి నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గొడుగులో అవసరం ఉన్నవారు సమాచారం ఇస్తే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని తెలిపారు.



అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తు ందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా ధరి ఫౌండేషన్ సభ్యులు రవీందర్, రాజేష్ ఖన్నా, కృషి కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తూము చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి నాయకత్వ ములో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయుటకు ఇష్టపడి లక్ష్మీదేవిపల్లి మండలం బొజ్జాలగూడెం, లక్ష్మీపురం గ్రామాల మాజీ సర్పంచులు, జోగా బక్కయ్య వరుస వసంత్, బరపాటి శ్రీను, ప్రజలు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి నాయకత్వములో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పుణెం. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ . గౌస్ పాషా, గుంజ సూరిబాబు, చిట్టిబాబు, వరుస నరసింహారావు, బుర్ర శంకర్, ఎట్టి వెంకన్న, రవి, తాటి రాంబాబు, కురుసం రమేష్ , కోరం నరేష్, కోరం రాజు, కురుసం వెంకటేష్,తేజావత్ సక్రు, తేజావత్ మంగయ్య, తేజావత్ శంకర్, మాలోత్ మంగీలాల్, బుక్య శ్యాం కుమార్, లకావత్ సాంబ, బచ్చల మల్లయ్య, వజ్ర ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పగడాల మంజుల పుట్టినరోజు శుభాకాంక్షలు

## తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా నాయకులు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

మున్నూరు కాపు ముద్దు బిడ్డ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మరియు కారేపల్లి మాజీ ఎమ్ పి పి శ్రీమతి పగడాల మంజుల పుట్టినరోజు సందర్భంగా వారి స్వగ్రామం కారేపల్లి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా నాయకులు మరియు కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు,మున్నూరు కాపు నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు మరియు ఛాయాదేవి స్థానిక నాయకులు తదితరులు.. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ మహిళల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ వారి అభివృద్ధికై తనవంతుగా కృషి చేస్తున్న మంజుల రానున్న కాలంలో రాజకీయంగా మరింత రాణించాలని కోరారు.. అనంతరం దంపతులకిరువురికి శాలువ కప్పి చిరు సన్మానం చేయడం జరిగింది..





# తెలంగాణలోనూ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

-టియుడబ్ల్యూజె (ఐజెయు) డిమాండ్

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:

తెలంగాణలో జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరి పింఛన్ సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటీ -డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమిళనాడు, కేరళ, బీహార్ తదితర రాష్ట్రాలు జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యాన్ని అమలు చేస్తున్నాయని ఈ క్రమంలోనే బీహార్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి పింఛన్ ను -రూ. 15వేలకు పెంచడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణలోనూ అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరింది. అక్రిడేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతుండడంతో హెల్త్ కార్డులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాషెస్ -వైద్యం అందించేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని దానితో పాటు ప్రభుత్వమే జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రీమియం చెల్లించాలని వెంకటేశ్వరరావు, పాపారావు లు కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేవిధంగా అన్ని ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రభుత్వమే ప్రత్యేక జీవో జారీ చేయాలని వారు కోరారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.



# మీ ఆశీర్వాదమే నా 43 ఏళ్ల రాజకీయ జీవితం

-ప్రజాహితం కోసమే రాజకీయ నిర్ణయాలు
-మీరిచ్చే గౌరవం కంటే పదవులు ముఖ్యం కాదు
-గోదారమ్మ మీ పాదాలను తాకటంతో నా జన్మ ధన్యం
-జక్కంపూడి లేని ఊరు రావడం బాధాకరం
-వర్ధంతి సభలో ప్రజలను ఉద్దేశించి "తుమ్మల"

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

మీ అందరి ఆశీర్వాదాలే నా 43 ఏళ్ల రాజకీయ జీవితమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో ఆదివారం జరిగిన జక్కంపూడి కృష్ణమూర్తి,ప్రేమలతల ప్రథమ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు ముందుగా జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా 43 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు,ఎంతోమంది అవహేళనలు చేసి రాజకీయపరమైన కష్టాలు సృష్టించారని,ఆ సమయంలో కూడా తనకు అండగా నిలిచిన వ్యక్తి జక్కంపూడి అని తుమ్మలన్నారు.తన రాజకీయ జీవితంలో ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన,తన తోటి చివరి వరకు ఎవరు స్థిరంగా లేరని,తాను ఓడిన,గెలిచిన తన వెంట నిలిచిన వారిలో జక్కంపూడిది ప్రథమ భాగం అని అన్నారు.జక్కంపూడి లాంటి నాయకుల సహకారం,ప్రజలందరికీ ఆశీర్వాదాలు తోనే 43 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, ప్రజలు ఇచ్చే గౌరవం కంటే పదవులు ఏమి ముఖ్యం కాదని ఆయన అన్నారు.తనకు రాజకీయ జన్మనిచ్చిన జిల్లా ప్రజలు నీటి కష్టం అనేది రాకుండా చేయాలనే సంకల్పంతో గోదారమ్మ జలాలను పంట భూముల్లో పారించి రైతుల కాళ్లు కడగటంతో జిల్లా ప్రజల రుణం తీర్చుకున్నానని,దీనితో తన జన్మ ధన్యమైందన్నారు. తాను తన రాజకీయ జీవితంలో ఏ నిర్ణయం తీసుకున్న ప్రజల కోసం ప్రజాహితం కోసమే తప్ప తన స్వలాభం కోసం ఏ నిర్ణయం



తీసుకోలేదన్నారు.తనకు రాజకీయ జన్మని ప్రసాదించిన నందమూరి తారక రామారావుకు, ప్రజాహితం కోసం తన సంకల్పానికి సహకరించిన చంద్రబాబు నాయుడు, కల్వకుంట్ల చంద్రశేఖర్, ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

తన రాజకీయ జీవితంలో తనకు ఎంతో ఆప్తుడైన జక్కంపూడి కృష్ణమూర్తి లేకుండా బిల్లుపాడుకు రావడం ఎంతో బాధగా ఉందని అన్నారు. జక్కం పూడి కోరిక మేరకు తల్లాడ మండలంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు.విధికి అందరూ తలవంచాల్సిందేనని,తన రాజకీయ జీవితం ఉన్నంతవరకు తల్లాడ మండలాన్ని, జక్కంపూడి కృష్ణమూర్తిని మరిచిపోనని తెలియజేశారు.

# తన గెలుపులో ప్రముఖ పాత్ర జక్కంపూడిది:-రాగమయి

## -జక్కంపూడి లేని లోటు తీర్చలేనిది:-దయానంద్





తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు ఎంతో అండగా ఉండి..తనకు ధైర్యాన్ని ఇచ్చి,తన గెలుపులో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి జక్కంపూడి కృష్ణమూర్తి అని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో జరిగిన కృష్ణమూర్తి- ప్రేమలతల ప్రథమ వర్ధంతి సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తన గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన జక్కంపూడి అనారోగ్యం పాలైనప్పుడు పరామర్శించడానికి వచ్చిన సమయంలో తమకే ధైర్యం చెప్పిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన నేత జక్కంపూడి అని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన జక్కంపూడి కుటుంబ సభ్యులకు గ్రామ,మండల ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు.

జక్కంపూడి లేని లోటు తీర్చలేనిది:-దయానంద్

గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా తన గలాన్ని బహిరంగంగా వినిపించి,వారి ఆగడాలను ఎండగట్టి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించిన జక్కంపూడి కృష్ణమూర్తి దంపతులు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకర విషయం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ అన్నారు.జక్కంపూడి లేని లోటు తీర్చలేనిదని ఆయన గుర్తు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపుకు సహకరించిన జక్కంపూడి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు అండగా ఉండటమే కాకుండా వారి రాజకీయ ఎదుగుదలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# స్వామి గారికి నివాళులు అర్పించారు

-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:



ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన స్వామి (60), అనారోగ్య సమస్యల కారణంగా ఆదివారం ఉద యం తుది శ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలు సుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, నాగయ్య,అబ్దుల్ ,శ్రీను,అజీజ్ పాషా,రామారావు,మదారు, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర నేత మంజుల జన్మదిన వేడుక..

## -ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూలై 27)తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కారేపల్లికి చెందిన పగడాల మంజుల జన్మదిన వేడుక ఆధివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. కారేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ కార్యకర్తలఅభిమానంతో తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజల దరికి చేర్చటమే మన కర్తవ్యమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, హనీఫ్, మర్సకట్ల రోషయ్య, హేమలతబాలాజీ, చాగంటి వెంకటేశ్వర్లు, సట్టు వీరభద్రం, ఆదెర్ల రాములు, రెడ్డిబోయిన జగ్గయ్య, బోడ రవి, మజీద్ పాష, ఈసాల చాయాదేవి, బానోత్ కోటి, భూక్యా బాలు, తదితరులు పాల్గొన్నారు. సన్మానించిన మున్నూరుకాపు సంఘంకాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల పుట్టిరోజు సందర్భంగా మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు ఆమెను సన్మానించారు. మంజుల ఇంటివద్ద జరిగిన వేడుకలో పాల్గన్నా మున్నూరుకాపు సంఘనాయకులు మంజుల మోహన్‌కృష్ణ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు ,మున్నూరుకాపు నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి

12 మంది వ్యక్తులపై కేసు నమోదు..ఎస్ఐ బైరు గోపి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి జూలై 27)మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు జరిపిన దాడిలో ఆరు మోటార్ బైకులు 9 సెల్ ఫోన్లు తోపాటు నగదు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ ఆలయ పరిసరాల్లో పేకాట స్థావరంపై దాడి చేశారు.ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఇల్లందుకు చెందిన 12 మంది వ్యక్తులు పేకాడుతూ దొరికారు.వారి వద్ద నుండి 6 మోటార్ సైకిళ్ళు 9 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 26 వేల 900 నగదు పట్టుకున్నారు.దీనికి సంబంధించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి గోపి తెలిపారు .ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు భూక్య శంకర్,హరి, ఓంకార్,సైదులు తదితరులు ఉన్నారు.

# స్నేహానికి ప్రతిరూపం వైరా లయన్స్ క్లబ్

## –స్నేహమే లయన్స్ క్లబ్ స్థాపనకు మూలం
## –డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు




**వైరా సూర్య మేజర్ న్యూస్ః–**

స్నేహ సంబంధాలతోనే వైరా లయన్స్ క్లబ్ 19 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు పూతుంబాక కృష్ణమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన క్లబ్ గడచిన 19 సంవత్సరాలుగా డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇంటర్నేషనల్ స్థాయిలో వైరా లయన్స్ క్లబ్ మంచి గుర్తింపు తీసుకుని వచ్చింది 20 వ సంవత్సరంలోకి అడుగెడుతున్న లయన్స్ క్లబ్ సామాజిక సేవల్లో మరింత చురుగ్గా సేవలు అందించాలని సంకల్పంతో ముందుకెళుతోంది మనం ఉన్నా లేకపోయినా చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తించుకునే విధంగా సేవలందించాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పిలుపుమేరకు మనిషి ఎంత సంపాదించినప్పటికీ తనతో ఏమి తీసుకుపోడు అని సారాంశంలో సేవా కార్యక్రమాల్లో ముమ్మురంగా వైరా లయన్స్ క్లబ్ సేవలందిస్తోంది సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేద వర్గాలను ఆదుకోవడంతోపాటుగా నిరుపేద పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులు కోసం వందలాది మందిని క్లబ్బు అండగా ఉండి చేయూతనందించింది గత 15 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు రాయితీతో లాప్టాప్ లు దివ్యాంగులకు సైకిల్స్ ట్రై సైకిల్స్ కృత్రిమ పరికరాలు అందించి క్లబ్ అందించి మనలను పొందింది క్లబ్ సభ్యులందరూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి క్లబ్ సభ్యులు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాల్లో చేయూతనందించారు డాక్టర్ కాపా మురళీకృష్ణ గవర్నర్ గా ఉన్న సమయంలో 6 కోట్లకు పైగా పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టింది అదే స్ఫూర్తితో ఆయన చొరవ తో లయన్స్ క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించింది విద్యార్థిని విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాసులను అందించింది పర్మినెంట్ ప్రాజెక్టుగా టీవీలు బెంచీలు వాటర్ ట్యాంకులు బోర్లు గ్రంథాలయాలు ఏర్పాటు చేసింది ప్రజలకు అందుబాటులో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసింది అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో వంట సామాగ్రి నీ పిల్లలకు దుస్తులను అందించింది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వాటర్ ఫిల్టర్లు మైక్ సెట్ బీరువాలు మరియు పదో తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన వారికి ఆర్థిక ప్రోత్సాహక బహుమతులు అందించింది ప్రభుత్వాలు చేయలేని అనేక సదుపాయాలు అందించి వైరా లయన్స్ క్లబ్ ప్రజల మన్నులను పొందింది లయన్ కాప గోపాలరావు ఆదిలక్ష్మి దంపతులు తమ సొంత స్థలాన్ని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు అదే స్థలంలో వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించారు హాస్పిటల్ చైర్మన్ గా డాక్టర్ మురళీకృష్ణ బాధ్యతలు నిర్వహిస్తూ గత ఆరు సంవత్సరాలుగా దాదాపు లక్షలాదిమంది నిరుపేద వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాల మీస్ట్ లయన్ ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైరా పాలేరు సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గాల్లో కృష్ణా జిల్లాలోని గ్రామాల్లో అనేక కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి కంటి పరీక్షలు నిర్వహించి నిష్ణాత్తులైన వైద్య బృందం చే అధునాతన పరికరాలతో అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి జిల్లా 320 ఈ మల్టిపుల్ లో అనేక అవార్డులను అందుకున్నారు వైరా లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు అందరి సహాయ సహకారాలతో నిరుపేద మహిళలకు రాయితీతో కూడిన కుట్టు మిషన్లను జీవనోపాధి కోసం తోడ్పాటు అందించారు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పట్టణంలో డయాబెటిస్ క్యాంపులు ఐ బాల్స్ సేకరణ క్యాన్సర్ పై అవగాహన సదస్సులు నిర్వహించింది వైరా లయన్స్ క్లబ్ ద్వారా హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి రాయితీతో కూడిన గుండె శాస్త్ర చికిత్సలు నిర్వహించింది అదేవిధంగా మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ తోఫా క్రిస్టమస్ కానుక వినాయక విగ్రహాలు అందించింది మహిళను ప్రోత్సహించే విధంగా బతుకమ్మ ఆటలు పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించింది క్లబ్ సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు పూర్వపు క్లబ్ అధ్యక్షులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు జిల్లా 320 ఈ ద్వారా లయన్స్ క్లబ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తీసుకొని వచ్చి లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్అవార్డులు రివార్డులను అందుకొనిమల్టిపుల్ లో క్లబ్ ను నెంబర్ వన్ స్థానంలో నిలిపారు మరెన్నో సేవలందించిందిగాను ఎం జె ఎఫ్ పి ఎం జె ఎఫ్ అయిన లయన్స్ డాక్టర్ కాప మురళీకృష్ణ డాక్టర్ కాప చంద్రకళ ఉండ్రు శ్యాంబాబు చింత నిప్పు వెంకటయ్య లగడపాటి ప్రభాకర్ రావు చింతోజు నాగేశ్వరరావు నాళ్ళ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ పెండ్యాల భాస్కరరావు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ దారెల్లి కోటయ్య ఏపూరి రాజారావు మిట్టపల్లి సత్యంబాబు పెనుగొండ ఉపేందర్ రావ్ ఏడు నూతల బుచ్చి రామారావు చింతలపూడి వెంకటేశ్వరరావు అబ్బూరి రమేష్ చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం సూతకాని జైపాల్ మిట్టపల్లి నాగి మరికంటి రాంగోపాల్ రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు పుతుంబాక ఇంద్రాణి కన్యదారి హనుమాయమ్మ నూకల అన్నపూర్ణ ముళ్ళపాటి సీతారాములు మిట్టపల్లి శ్రీనివాసరావు గద్వాల రవీందర్ వజినేపల్లి చక్రవర్తి వనమా మల్లికార్జునరావు మిట్టపల్లి నాగేశ్వరరావు గోల్డ్ నీల సతీష్ కుమార్ సంగిశెట్టి వెంకటేశ్వర్లు రంగా రమేష్ గొల్లమందల బాబు నంబూరు శ్రీనివాసరావు వెన్నపూసల వీరారెడ్డి నంబూరు రామారావు ఆదోని సురేష్ కుమార్ రాయపూడి నారాయణరావు పుప్పాల అనంతరామయ్య తాటికొండ రాము కట్ల సురేష్ రంగా సత్యనారాయణ షేక్ లాల్ అహ్మద్ వనమా వెంకటేష్ క్లబ్బుకు సహాయ సహకారాలు అందించేందుకు అన్నివేళలా అండగా ఉండటం విశేషంగా చెప్పవచ్చు




# కుక్కా యాలాద్రి ని పరామర్శించిన మంత్రి పొంగులేటి





**కల్లూరు జులై27(సూర్య న్యూస్):**
మండల పరిధి చంద్రుపట్ల మాజీ ఎంపీటీసీకుక్కా నాగమ్మ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కా యాలాద్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం చుంద్రు పట్ల గ్రామంలో యాలాద్రి నివాస గృహంలో భార్యాభర్తలను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటా అధైర్య పడకండి అని మనోధైర్యాన్ని కల్పించారు. మంత్రి పొంగులేటి పరామర్శితో దంపతులిద్దరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, మూకర విజయరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి లింగనబోయిన పుల్లారావు, మాజీ ఎంపీటీసీ ఉబ్బన శ్రీనివాసరావు, యాస శ్రీకాంత్ ,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# గుండె పోటుతో వృద్ధురాలు (80) మృతి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 27 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన వినుకొండ సుశీల (80) ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు గుండె పోటుతో మృతి చెందింది మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నాయకులు సుశీల పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

# బోనమెత్తిన పల్లెలు...





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధి లోని వివిధ గ్రామాలలో ఆదివారం శ్రావణ మాసం సందడి కనిపించింది.బోనాలు పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ముత్యాలమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు.డప్పు వాయిద్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. పాడి పంటలు బాగుండాలని...ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరుతూ...బోడ్రాయి వద్ద మొక్కులు చెల్లిం చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ ,తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు,బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్,గ్రామ పెద్దలు కల్యాణం నాగేశ్వరరావు. మూడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్, సాబీర్ పాషా

### 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక



అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్) - భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ పాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానితులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్షంవ్యక్తం చేస్తున్నారు.1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు.2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారు మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# ఇమామ్ మౌజన్ ల వేతనాల పునరుద్ధరణకు గడువు పొడిగించాలి

### మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ. యాకూబ్ పాషా



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని నెల రోజుల పాటు పొడగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు అ ది కా రు ల ను కోరారు.గౌరవ వేతనాలను కొనసాగించటానికి పాన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని అధికారులు చెప్పటంతో వీటిని పొందేందుకు ఇమామ్ మౌజన్ లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఆదాయ ధృవీకరణ పత్రం పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అయినందున, చాలా మంది ఇమామ్, మౌజన్ లకు రేషన్ కారణంగా, ఆదాయ ధృవీకరణ పత్రం పొందటం తలకు మించిన భారంగా ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు అదాయ ధ్రువీకరణపత్రమును మినహాయించాలని అన్నారు. ఈ మేర కు రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శికి లేఖలు కూడా రాయడం జరిగిందని యాకూబ్ పాషా విలేఖరులకు తెలియజేశారు.

# రైతులకు యూరియా కొరత లేదు

### ఏవో అనిల్ కుమార్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని చెలగట్టు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రం వద్ద పంటల సాగుకు అ న ు గ ు ణ ం గా ఇప్పటివరకు జూన్, జూలై మాసంలో యూరియా కొరత లేకుండా అందించడం జరుగుతుంద న్నారు. రైతులు ఎవరు అధర్య పడకుండా రైతులు విరిగా ఆధార్ కార్డు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని కొనుగోలు కేంద్రం వద్ద ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్ రైతులకు సూచించారు. ఇప్పటివరకు మనకు సొసైటీ ద్వారా 4000 బస్తాలు రైతులకు యూరియా సరఫరా చేయడం జరిగింది అన్నారు. ఎడతెరిపి లేకుండా నాలుగు రోజుల కురిసిన వర్షాలు నేపథ్యంలో సొసైటీ వద్ద రైతులకు కొద్దిగా ఇబ్బంది జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా విరిగా యూరియా కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. యూరియా కాకుండా నానో యూరియా పై రైతులు మొగ్గు చూపుతున్నారని నానో యూరియా పట్ల మంచి ఫలితం వచ్చిందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు 8పథకాలు కైవసం

### జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) - హైదరాబాద్ షేక్‌పేట్‌లో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు ఎనిమిది పతకాలు సాధించినట్లు జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ షేక్‌పేట్‌లో ఈ నెల 25 నుండి 27వరకు జరిగిన రాష్ట్ర బాక్సింగ్ సబ్ జూనియర్స్ బాలురు, బాలికల విభాగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారులకు మూడు రజత,అయిదు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు.పతకాలు సాదించిన వారిలో ఎ.ప్రవళిక, ఏ.హనిత్య శ్రీ, కె.అరుణ్ కృష్ణ రజత పతకాలు సాధించగా కె.శరణ్య, కె.అమృత వర్షిణి, ఓ.సెహార్, మహంత్, వి.సాయి కిరణ్, ఆర్.గణేష్ లు కాంస్య పతకాలు సాధించరని వారికి కోచ్ లుగా జి.ఈశ్వర్, నేహ సింగ్ వ్యవహరించగా క్రీడాకారులతో పాటు జిల్లా బాక్సింగ్ అధ్యక్షులు ఉదయ్ బండారి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.షమీ ఉద్దీన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా కార్యదర్శి వై. శివ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను బాక్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి, జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి పరందమ రెడ్డి లు అభినందించారు.

# ఘనంగా కోనేరు జన్మదిన వేడుకలు





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- "సత్యం స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో కోనేరు ట్రస్ట్ చైర్మన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు(పెద్దబాబు) పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.కొత్తగూడెం క్లబ్ ఆవరణలో గల పొన్నెకంటి సంజీవరాజు స్వగృహ ప్రాంగణంలో కోనేరు పూర్ణచంద్రరావు కొబ్బరి మొక్క నాటారు.అనంతరం కేక్ కట్ చేసి,శాలువా కప్పి,పూల బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు మాట్లాడుతూ కోనేరు పూర్ణచంద్రరావు నిబద్ధతతో, నిస్వార్థతతో,ఎంతో సహనంతో తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూన్నారన్నారు. కోనేరు అంటేనే ప్రజల మనిషని చాటు చెబుతూ అనేక సేవా కార్యక్రమాలలో కోనేరు ట్రస్ట్ ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా సహాయం చేస్తూ అనేకుల మన్ననలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పలివెల సాంబశివరావు, కొత్తగూడెం క్లబ్ మేనేజర్ మల్సూర్, కెటిపిఎస్ ఉద్యోగ సంఘం నాయకులు ఎండి అమీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగుల రవిగౌడ్, కోనేరు అను బాబు,రావి రాంబాబు, ఓదెలు, అన్వర్,జెపి సైమన్, అజీమ్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ తోనే కార్మిక హక్కుల సాధ్యం





ఐఎన్టీయూసీ జనరల్ బాడీ సమావేశంలో కార్మికనేత జేవీ

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) : పట్టణంలోని జేకే నందుగల ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జనరల్ బాడి సమావేశం నిర్వహించడం జరిగింది. యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి యూనియన్ ఏరియా నాయకులు, కార్మికులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కార్మికనేత జే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన ఐఎన్టీయూసీ యూనియన్ తోనే సాధ్యమని కార్మిక సమస్యలపై తమ యూనియన్ నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కోవలోనే పేర్క్స్ పై ఇన్కమ్ ట్యాక్స్ రద్దు, కార్మికుల సొంతింటి కల వంటి అనేక సమస్యలపై పోరాడుతూనే ఉంటుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 5నూతన బావులు రానున్నాయని ఇల్లందు ఏరియా జేకే ఓసీ నూతన ప్రాజెక్టు ఐఎన్టీయూసీ పోరాట ఫలితమేనన్నారు. రాబోవు కాలంలో కార్మిక హక్కులు వాటి కార్యాచరణ గురించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కార్మికులకు రావలసిన హక్కుల కోసం ఐఎన్టీయూసీ దశలవారీగా పోరాటాలు చేసి సాధించితీరుతుందని, కష్టసమయంలో కార్మికులకు అండగా నిలబడే యూనియన్ ఐఎన్టీయూసీ మాత్రమేనని ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ సెంట్రల్ కమిటీ నాయకులు గోచికొండ సత్యనారాయణ, భూక్యా నాగేశ్వరరావు, మహబూబ్, తోట వెంకటేశ్వర్లు, ఏరియా నాయకులు అన్వర్, ఈరియా, బొల్లెద్దుల ప్రభాకర్, బాబూరావు, మాధవ్, మధు, సత్యనారాయణ, వీరన్న, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం..







- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, రూ 500 లకే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.



### ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. .

రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..

అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ , ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టిజిఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సదస్సును జయప్రదం చేయండి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆగస్టు 1న టేకులపల్లిలో జరుగు భవన, ఇతర నిర్మాణ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం తుమ్మల చేలక , పెట్రామ్ చేలక , బద్దు తండా, ఎర్రాయి గూడెం, మొక్కంపాడు తదితర గ్రామాలలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు చట్టబద్ధహక్కులు సౌకర్యాలు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. భవన ఇతర నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వీరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న కార్మికుల పిల్లల డెలివరీ డబ్బులను, ప్రమాద బీమా లను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో అనేక పెండింగ్ కేసులు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని లేని యెడల భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. టేకులపల్లి లో జరుగు భవన నిర్మాణ కార్మిక సంఘం సదస్సుకు సంగం రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనకా సత్యం, ఈసం కృష్ణ, ఈసం వెంకన్న, జిగట రవి, చీమల రాజశేఖర్, సువర్ణపాక సాయి, బోర్ర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులారా ఊర్లో..! ఉన్నారా.. లేరా..?





### బస్తీలలో ఉన్న మున్సిపల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణపరిధిలో ఉన్నటువంటి బస్తీలలో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో సిపిఎం బృందానికి ప్రజానీకం, నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. ప్రధానంగా బస్తీలో ఉన్న డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయట్లేరని ,చెట్లు, చెత్తాచెదారంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలోకి చెత్త ఎత్తే బండ్లు కూడా రావడం లేదని, కిన్నెరసాన్ని మంచినీరు పైపులు పగిలిపోయాయని వాటిని మరమ్మత్తులు చేసే వారు రావడంలేదని, తదిత తదితర సమస్యలను సిపిఎం నాయకత్వానికి వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో మున్సిపాలిటి గా మొనటి వరకు ఉందని , ఇప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు అయిందని,అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని విమర్శించారు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారులు, సంబంధిత సిబ్బంది పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డ్రైనేజీ చెట్లు శుభ్రం చేసి , రోజువారి పేరుకుపోతున్న చెత్తను ఏరోజుకారోజు తీసివేసే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని డిమాండ్ చేశారు. వర్షకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారం ఉంటేనే ప్రజల వద్దకు వెళ్తున్నారనీ, అధికారం లేకుంటే ప్రజలను విస్మరించి వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ ల పేరు చెప్పుకుని నాయకులను ప్రజలు గమనిస్తూనే ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికలప్పుడే వచ్చి వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ,గెలిచినాక ప్రజలకు ముందు వచ్చే పార్టీలను ,ప్రజాప్రతినిధులను బుద్ధి చెప్పాలని ప్రజలకు హిత బోధన చేసారు. బస్తిలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటనలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ఎస్ రాజు ,సిపిఎం శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ను ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సందుపట్ల రమ్య, చెరుకూరి శేఖర్ బాబు పర్యవేక్షించారు.

# గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలను ప్రభుత్వం గుర్తించాలి



## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలను గుర్తించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ కొమరం భీం కాలనీ ఏర్పాటు చేసుకున్న ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజల సమస్యలు అధ్యయనం చేశారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పేదలు గుడిసెలు వేసుకుని ఎండ వాన చలి నీ లెక్కచేయకుండా ఇక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపెద్ద తుఫానులు గాలి వానలు వచ్చినప్పటికీ వేసవికాలంలో విపరీతమైన ఎండలు సైతం లెక్కచేయకుండా తమ ప్రాణం కంటే భూమి మాకు ఆత్మగౌరవం ఇస్తుందని నమ్మకంతో ఇక్కడే నివాసం ఉంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వానికి కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న ప్రతి పేద కుటుంబానికి స్థలం మంజూరు చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మంచినీరు రోడ్లు డ్రైనేజీ కరెంటు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కొమరం భీం కాలనీ పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పక్క ఇంటి నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం అండగా ఉంటుందని వారి తరపున పోరాటాలు చేస్తామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే కొమరం భీం కాలనీని గుర్తించి అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు దక్కేవరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు నందిపాటి రమేష్, కోట బాలకృష్ణ, సిద్దిల రాములు, రఘు, నాగదుర్గ, రుహీనా, జ్యోతి, రామకోటమ్మ, అరుణ, నిహారిక, రాంబాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి జీబి నాగరాజు ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## భూక్యా రమేష్

## ఘనంగా జిబి నాగరాజు రెండవ వర్ధంతి



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సిపిఎం కార్యాలయంలో అమరజీవి జిబి నాగరాజు రెండవ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగరాజు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు గోసు సుబ్బారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భూక్య రమేష్ మాట్లాడుతూ జీబీ నాగరాజు కార్మిక పక్షపాతిగా, ప్రజా కళాకారుడిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తిత్వం జీబీ నాగరాజుది అని ఆయన అన్నారు. నాగరాజు అన్న ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ సిపిఎం సీనియర్ నాయకురాలు గోసుకమల, టోపీ సత్యనారాయణ, యూసఫ్ అలీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సాబీర్ పాషా

## శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేటలో మూడవ సిపిఐ జిల్లా మహాసభలో జరిగిన కార్యరక్రమంలో ఏకగ్రీవంగా మూడవ సారి సాబీర్ పాషా ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి సోదరుడు, ప్రియమిత్రుడైన సాబీర్ పాషాకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ షరీఫ్, ఎండీ ఇక్బాల్, మహమ్మద్ అబ్దుల్ వాహబ్, జమీల్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామపంచాయతీకి చెందిన మాడుగుల నాగరాజు కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఆదివారం ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరైయ్యారు. భూమి పూజలో పాల్గొని నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన లేళ్ల వెంకటరెడ్డి,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,మండల నాయకులు నున్న రంగారావు లను నాగరాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడియాల సత్యనారాయణ, వల్లోజి రమేష్, మాడుగుల నరసింహారావు, కడియాల శీను, మాడుగుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పిఓ రాహుల్ ఇంట జరిగిన శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఇంట భద్రాచలంలో జరిగిన శుభకార్య వేడుకలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని పిఓ రాహుల్ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంతో వైభవంగా జరిగిన వేడుకలో ఎమ్మెల్యే జారేతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించండి...!

- వైరారోడ్డులో రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు
- నలుగురు యువకులకు తీవ్రగాయాలు
- కాన్వాయ్ లో క్యాంపు కార్యాలయానికి వస్తు ఘటనను చూసి ఆగిన మంత్రి పొంగులేటి
- అధైర్యపడొద్దు... నేనున్నానని భరోసా
- వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని ట్రాఫిక్ సీఐ సాంబశివరావుకు ఆదేశాలు

ఖమ్మం (సూర్య బ్యూరో): ఆపదలోనూ నేనున్నా అని మరోమారు చాటుకున్నారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి .... వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఢీకొన్న ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఇదే సమయంలో కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని



ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి వస్తున్న మంత్రి పొంగులేటి ఆ ఘటనను చూసి కాన్వాయ్ ను ఆపారు. అధైర్యపడొద్దని.... నేనున్నానని ప్రమాదంలో గాయపడిన యువకులకు భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ సీఐ సాంబశివరావును దగ్గరకు పిలిచి క్షతగాత్రులను త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా వైద్యులను ఆదేశించారు.

# అన్నా రండి...! హార్టీ వెల్కమ్....!!

- తన క్యాంపు కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన వాకిటికి ఘనస్వాగతం పలికిన పొంగులేటి

ఖమ్మం (సూర్య బ్యూరో): అన్నా రండి...! హార్టీ వెల్కమ్...!! అంటూ తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ పశు సంవర్ధక శాఖ మంత్రి, ఉమ్మడి



ఖమ్మంజిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న వాకిటి శ్రీహరిని తన క్యాంపు కార్యాలయానికి రావాలని మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన వాకిటికి శాలువా కప్పి మెమొంటోతో ఘనంగా పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా విశేషాలు మంత్రి పొంగులేటి శ్రీహరికి వివరించారు. పొంగులేటి ఆతిథ్యాన్ని స్వీకరించిన శ్రీహరి శీనన్న ఆతిథ్యం బేష్ అని కితాబిచ్చారు.

# సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ అనుబంధల సంఘాల ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు వినతి పత్రం

ఖమ్మం (సూర్య బ్యూరో): సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ మరియు అనుబంధ సంఘాలచే కొనబడిన య.4.20 కుంటల అత్యవసర బరియల్ గ్రౌండ్ భూస్థలాన్ని సి ఎస్ ఐ టి ఏ దోర్నకల్ దయాసిస్ సంస్థ పేరుమీద రెగ్యులరైజ్ చేసి చట్టభద్రత కల్పించవలసినదిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు . సర్వే నెం.408/1/17, 408/1/18 ధంసలాపురం రెవెన్యూ గ్రామం కొత్తగూడెం గ్రామం ఉన్న ల్యాండ్ సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ మరియు అనుబంధ సంఘాలచే కొనబడిన ఎకరం 4.20 కుంటల అత్యవసర బరియల్ గ్రౌండ్ భూస్థలాన్ని సి ఎస్ ఐ టి ఏ దోర్నకల్ దయాసిస్ సంస్థ పేరుమీద రెగ్యులరైజ్ చేసి చట్టభద్రత కల్పించవలసినదిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు . సర్వే నెం.408/1/17 , 408/1/18 ధంసలాపురం రెవెన్యూ గ్రామం కొత్తగూడెం గ్రామం ఉన్న ల్యాండ్ ను అన్ని అనుమతులతో మాకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు . 125 సంవత్సరముల చరిత్ర కలిగిన మా సెయింట్ మేరీస్ చర్చ్ నాటి నుండి నేటివరకు ఆధ్యాత్మిక జీవన ప్రవంతిలోను , సామాజిక , విద్యా , వైద్య పరంగా బడుగు , బలహీన పేద వర్గాల వారికి కుల , మత రహితముగా సేవలు అందిస్తు ఉన్నది . ఈ మా సెయింట్ మేరీస్ సుమారుగా (7) అనుబంధ సంఘాలు ఉన్నవి . మా సంఘ ప్రజలు సుమారుగా 20 నుంచి 30 వేలమందికి పైగా ఖమ్మం పట్టణములో నివసిస్తున్నారు . ప్రస్తుతం పాత యస్.పి. ఆఫీస్ ప్రక్కనే పాత సమాధుల దొడ్డి స్థలం పూర్తిగా నిండిపోయినది . ఈ కారణంగా ప్రస్తుతం ఎవరైనా మరణిస్తే ఉన్న సమాధులనే త్రవ్వి అందులోనే పూడ్చిపెట్టవలసిన దౌర్భాగ్యస్థితి వచ్చినది . మా అవసరాలను గత ప్రభుత్వానికి ఎన్నిమార్లు భూస్థలకేటాయింపుకై విజ్ఞప్తి చేసిన మా ప్రయత్నము నిష్ప్రయోజనమైనది . ఇట్టి పరిస్థితిలో (7) అనుబంధ సంఘాల సభ్యులమైన మేము మీకు తెలియజేస్తున్నాము . అక్కడ సర్వే నెంబర్ లో ఉన్న మా భూమిని రూ.61,00,000/- (అక్షరాల 60 ఒక లక్ష రూపాయలు) లతో అల్లీపురం కొత్తగూడెం గ్రామ సరిహద్దులలో చెల్లించి కొనడం జరిగినది . అట్టి మా స్థలములో మా సంఘ ప్రజల అత్యవసరమైన బరియల్ గ్రౌండ్ (సమాధుల స్థలం)తో పాటుగా , ఆధ్యాత్మిక జీవన ఎదుగుదలకు మరియు సామాజిక సేవ అవసరాల దృష్ట్యా పైన తెలిపాము . స్థలములో ప్రార్థనా మందిరము , వృద్ధుల ఆశ్రమము , ఆర్ఫనైజ్ స్కూల్ కం హాస్టల్ నిర్మాణము నిర్మించతలపెట్టినాము కాని అట్టి మా స్థలములో కొంత మంది ఆక్రమించుకొని గుడిసెలు వేసుకోవడం జరిగింది . కావున దయవుంచి విచారణ చేపట్టి మేము కొనుగోలు చేసినటువంటి స్థలమును ఆక్రమణ దారుల నుండి విడిపించి మాకు సరిహద్దులు నిర్ణయించి , అట్టి స్థలమునకు కాంపౌండ్ వాల్ నిర్మించుకునే విధంగా చేయాలని కోరారు . దీనికి మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చెయ్యడానికి కలెక్టర్ కు రిఫర్ చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. అర్వపల్లి రమేష్ , బి శ్రీనివాస్ పాల్ , చిట్టి రాజు , దొడ్డ అశోక్ , పిల్లి విజయ పాల్ , జోసెఫ్ రామారావు , జయరాజు , మార్టిన్ జైపాల్ , జాన్సన్ , వెంకటరత్నం , బుడిగ పాల్ , పాకలపాటి వినయ్ కుమార్ , పాకలపాటి సుందర్ రావు పాల్గొన్నారు.





# పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

తిరుమలయపాలెం :సూర్య మేజర్ న్యూస్... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి, పాపాయిగూడెం, పిండిప్రోలు, కేశవాపురం, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, పాతర్లపాడు పడమటి తండా, చంద్రు తండా, మేడిదపల్లి, బచ్చోడు జూపెడ, కాకరవాయి గ్రామాలకు చెందిన ఒక్కో మృతుల కుటుంబాలకు రూ.10000 చొప్పున ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ , మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శీను, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ , నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, సిరిగద్దె ఉపేందర్ , మాజీ ఎంపీటీసీలు గోళ్ళ లింగయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ , రావూరి యాకుబ్రావ్ , దొడ్డ గురవయ్య, సోమనబోయిన మహేష్, బెజ్జనబోయిన నరేష్ , ఉపేందర్, షేక్ జానీ, రాయిండ్ల సుందరయ్య, పసులూరి సురేష్ , రాయిండ్ల వెంకన్న , కోటి తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు

ఖమ్మం (సూర్య బ్యూరో): ముస్తాఫ్ నగర్ స్థానిక 24వ డివిజన్ ముత్యాలమ్మ తల్లి గుడి లో ముత్యాలమ్మ తల్లి బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు పాల్గొని ప్రారంభించి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి అందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , పిల్లాపాపలతో , పాడి పంటలతో , సిరి సంపదలతో మళ్లీ వచ్చే సంవత్సరం శ్రావణమాసం బోనాలు మీకు సమర్పించేలా చూడాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేక లక్ష్మణ్ , వరద వెంకన్న , పోలూరి నాగార్జున మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .





# త్రీ టౌన్ ప్రాంతం నుండి ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన రజకులు

ఖమ్మం (సూర్య బ్యూరో): ఆదివారం శ్రావణమాసం ముత్యాలమ్మ కి మొదటివారం రజకులు బోనాలు చెల్లించాలని ఆనవాయితీ మొదటి నుంచి పురాతన నుంచి వస్తుంది . దీనిలో భాగంగా ఖమ్మంలో రజకులు మాత్రమే ముందుగా పెట్టాలని ఉంది కాబట్టి ముత్యాలమ్మని రంగ రంగ వైభవంగా బోనాలు చెల్లించారు . ఈ కార్యక్రమంలో మూడవ పట్టణం నుండి బాతరాజుకనకయ్య , సరిత అశ్విని , గంగి సిరితరాములు , శోభన్ , అశ్విని , ధనలక్ష్మి , భవాని , ప్రసాద్ , ఉపేందర్ , వెంకటేష్ , కార్తికేయ , హారిక తదితరులు పాల్గొన్నారు

